


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్ గిరి | గురువారం | 20.08.2026 | సంపుటి: 3 | సంచిక: 197 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | THURSDAY | 20.08.2026 | VOLUME : 3 | ISSUE : 197 | PAGES: 8 | COST: 2/- |

## జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

- మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రధాని సమీక్ష
- మంత్రుల డిజిటల్ రిపోర్ట్ కార్డులపై సమీక్ష
- ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పనితీరుపై అంచనా
- ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ర్యాంకింగ్స్



4



4

## కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

## వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం



- 2,160 ఇళ్ల మోడల్ కాలనీకి తుది మెరుగులు
- అర్హులకే ఇళ్లు.. ఒక్క అనర్హుడికీ అవకాశం ఇవ్వొద్దు
- అన్ని వసతులు కల్పించాకే గృహ ప్రవేశం
- అధికారులకు మంత్రి కెప్టెన్ ఉత్తమ్ ఆదేశాలు

2




## అడ్డగోలు నిర్ణయాలతో రోడ్డున పడ్డాం

- 22-ఎ నిషేధిత భూముల బాధితుల గోడు
- తెలంగాణ భవన్‌కు పోటెత్తిన బాధితులు
- అండగా ఉంటామని హరీష్‌రావు భరోసా
- న్యాయ సహాయం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 19 :**

కాంగ్రెస్ ప్రభుత్వం 22ఎ నిషేధిత భూములు, యూఎల్‌సీల పేరుతో ప్రైవేట్ ఆస్తులపై అడ్డగోలుగా విధించిన నిషేధాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులు తెలంగాణ భవన్‌కు పోటెత్తారు. బీఆర్ఎస్

మిగతా 3వ పేజీలో..

## అసమ్మతి స్వరాలపై కాంగ్రెస్ ఆగ్రహం

- మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి చిన్నారెడ్డికి నోటీసులు
- సుష్మిత వ్యాఖ్యలపై సురేఖకు వివరణ కోరిన అధిష్ఠానం
- సీఎం, ఎమ్మెల్యేపై వ్యాఖ్యలతో కలకలం
- వనపర్తి వ్యవహారంపై చిన్నారెడ్డికి నోటీసు
- మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం

3



## టిక్కెట్ ఇవ్వకుంటే ఒంటరి పోరు

- కాక రేపిన కొండా సురేఖ తనయ

3



# సర్ మాయాజాలం

## రాష్ట్రంలో సగం ఓట్లు సమస్యల్లోనే నాలుగో వంతు ఓట్లు మాయం

- ఎస్ఐఆర్ ముసాయిదాలో సంచలన వివరాలు
- 73.39 లక్షల ఓట్లు ఏఎస్‌డీడీ జాబితాలోకి
- మరో 92.87 లక్షల ఓట్లపై పెండింగ్
- మొత్తంగా 1.66 కోట్ల ఓట్లు సమస్యాత్మకంగా గుర్తింపు
- గ్రేటర్ పరిధిలోనే అత్యధిక ప్రభావం

**హైదరాబాద్, ఆగస్టు 19:**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదాలో సంచలన వివరాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 2026 నాటికి రాష్ట్రంలో ఉన్న 3,38,26,244 మంది ఓటర్లలో 73.39 లక్షల ఓట్లను ఏఎస్‌డీడీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డిలీటెడ్, డూప్లికేట్) కేటగిరీలో చేర్చారు. మరో 92.87 లక్షల ఓట్లను విత్‌హెల్డ్‌లో ఉంచారు. ఈ రెండింటినీ కలిపితే 1,66,26,812 ఓట్లు సమస్యల పరిధిలో ఉన్నట్లు లెక్క. అంటే రాష్ట్రంలోని మొత్తం ఓట్లలో దాదాపు సగం ఓట్లు ఏదో ఒక దశలో పెండింగ్ లేదా తొలగింపు పరిధిలోకి వచ్చినట్లు తెలుస్తోంది.

**73 లక్షల ఓట్లు మాయం**

రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 73.39

మిగతా 2వ పేజీలో..

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి

రెవెన్యూ మంత్రి పొంగులేటి వెల్లడి

3



## బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

- ప్రతి రైతుకూ సకాలంలో రుణం అందాలి
- రుణంతోపాటు రైతు ఆదాయమూ పెరగాలి
- క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా బ్యాంకింగ్ వ్యూహాలు
- ఎస్ఎల్బీసీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**హైదరాబాద్, ప్రజాతంత్ర, ఆగస్టు 19 :**

తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో బ్యాంకింగ్, ఆర్థిక రంగం కీలక భాగస్వాములుగా మారాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కేవలం ప్రభుత్వ వ్యయంతో ఈ లక్ష్యాన్ని

మిగతా 3వ పేజీలో..




## ప్రిన్సిపల్ మందలించిందని కక్ష..



- రూపారెడ్డి హత్య కేసులో విద్యార్థులే నిందితులు
- ప్రిన్సిపల్‌ను 27 సార్లు కత్తితో పొడిచిన విద్యార్థి
- చోరీకి వెళ్లి హత్యకు పాల్పడిన మైనర్లు

2

## 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

- సెప్టెంబర్ 9 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- ఉదయం 8 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,697
- పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీలు
- ఆధార్ ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి
- వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచన

2

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టు ప్రశ్నలు

- ఉచిత పథకాలకు ప్రజాధనం ఎలా ఖర్చు చేస్తారని నిలదీత
- పథకాల చట్టబద్ధతపై ధర్మాసనం ప్రశ్నలు
- ప్రభుత్వ సంస్థలను లాభాల్లోకి తేవాలని సూచన
- భూసేకరణ బాధితులపై ఆందోళన

2





## ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

- సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి
- ఆయుష్ విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

2

## సవాళ్లకు అనుగుణంగా సిబ్బంది పునర్వ్యవస్థీకరణ



- ట్రాఫిక్, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం
- డీజీపీ ఆనంద్
- గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎసీబీ నుంచి 513మంది ఇతర విభాగాలకు బదిలీ
- డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ప్రత్యేక దృష్టి
- రెండు నెలల అటాచ్‌మెంట్ అనంతరం సిబ్బందికి కొత్త బాధ్యతలు

2

# ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

**హైదరాబాద్, ఆగస్టు 19 :**

ప్రజారోగ్య పరిరక్షణలో అల్లోపతి వైద్యులతో సమానంగా అహర్నిశలు సేవలందిస్తున్న ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ విషయంలో తీవ్ర వివక్ష చూపడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంరద్ రావు విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగానే ఆయుష్ పీజీ వైద్యులు, హౌస్ సర్జన్లకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్‌ను పెంచి పెండింగ్ ఎరియర్స్ సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎర్రగడ్డ డాక్టర్ బి.ఆర్.కె.ఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హాస్పిటల్ ప్రాంగణంలో స్టైఫండ్ పెంపు కోరుతూ 16రోజులుగా నిరసన తెలుపుతున్న ఆయుష్ (ఆయుర్వేద, యునాని, హోమియోపతి) పీజీ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్ల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని రామచందర్ రావు సందర్శించి బీజేపీ తరఫున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద, యునాని, హోమియోపతి వంటి భారతీయ వైద్య విధానాల్లో సేవలందిస్తున్న పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లకు కొన్నేళ్లుగా ప్రభుత్వాలు స్టైఫండ్ పెంచకుండా అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో 2006 నాటి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భారతీయ వైద్య రంగం (ఆయుష్), అల్లోపతి వైద్య విద్యార్థులను సమానంగా చూడాలనే నిబంధన ఉందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 నుంచి ఈ స్టైఫండ్లను నిలిపివేయడం శోచనీయమన్నారు. అల్లోపతి వైద్య విద్యార్థుల మాదిరిగానే ఆయుష్ పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు, ఇంటర్న్‌షిప్ చేస్తున్న వారికి సమానంగా స్టైఫండ్ చెల్లించాలని న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఏపీ ప్రభుత్వం ఆయుష్ పీజీ విద్యార్థులకు నెలకు రూ.60 వేలు, హౌస్ సర్జన్లకు రూ.25 వేలు చొప్పున స్టైఫండ్ చెల్లిస్తుంటే తెలంగాణలో మాత్రం పీజీ విద్యార్థులకు కేవలం రూ.30 వేలు, హౌస్ సర్జన్లకు రూ.13 వేలు మాత్రమే ఇవ్వడం తీవ్ర వివక్షాపూరితమని ఆయన మండిపడ్డారు. పొరుగు రాష్ట్రం అమలు చేస్తున్న నిబంధనలను తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయుష్ వైద్యులకు సమాన స్టైఫండ్ అమలు చేయాలని అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేసిన నేటి ఉప ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ సహా ఏపీ తరహాలో పూర్తిస్థాయి స్టైఫండ్‌ను తక్షణమే చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు 16 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ల్యాండ్ మాఫియా, భూ ఆక్రమణలపైనే దృష్టి సారిస్తూ ప్రజా సేవ చేసే వైద్య విద్యార్థుల సమస్యలను, విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆయుష్ విద్యార్థులకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్ పెంచి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని రామచందర్ రావు హెచ్చరించారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టు ప్రశ్నలు

**హైదరాబాద్, ఆగస్టు 19:**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాల కోసం ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల బాట పట్టించి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది.

**పథకాలపై ధర్మాసనం ప్రశ్నలు**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించిన చట్టపరమైన అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. ప్రజాధనాన్ని ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. పథకాల చట్టబద్ధత, వాటికి నిధుల కేటాయింపుపై విచారణలో చర్చ జరిగింది.

**ప్రభుత్వ సంస్థల ఆదాయంపై సూచన**

ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల్లోకి తీసుకురావాలని ధర్మాసనం సూచించింది. ఆయా సంస్థల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది. ఉచిత పథకాల కోసం ప్రజాధనాన్ని వినియోగించే విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరాన్ని కోర్టు సూచించింది.

**భూ బాధితుల సమస్యలపై ఆందోళన**

భూసేకరణకు గురైన బాధితులకు సరైన న్యాయం జరగకపోవడంతో వారు తరచూ కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని హైకోర్టు పేర్కొంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

**రేపటిలోగా వివరాలు ఇవ్వాలి**

భూసేకరణ బాధితుల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను రేపటి విచారణలోగా కోర్టు ముందుంచాలని ధర్మాసనం ఆదేశించింది. సంబంధిత వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది.

**స్టే ఎత్తివేయాలని విజ్ఞప్తి**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న స్టేను తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టును కోరారు. పథకాల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రేపటి విచారణలో హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19:**

తెలంగాణలో పోలీసు, అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 7,437 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ నేటి ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీజీపీఆర్‌బీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నియామకాలకు అభ్యర్థులు సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖల్లోని వివిధ పోస్టులను ఈ నియామకాల ద్వారా భర్తీ చేయనున్నారు.

**3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు**

నియామకాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులతో పాటు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఫింగర్ ప్రింట్ బ్యూరో), సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఫైర్ ఫైటర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, జైళ్ల శాఖలో వార్డర్లు, డిప్యూటీ జైలర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు ఉండటం విశేషం.

**పెరిగిన వయోపరిమితి**

ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల వయోపరిమితిని పెంచడంతో దరఖాస్తుదారుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ పడనున్న నేపథ్యంలో నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**ఆధార్ ఫేస్ అథెంటికేషన్**

దరఖాస్తు ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. అభ్యర్థులు తమ ఫోన్లలో ముందుగానే ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

**రెండు దశల్లో దరఖాస్తు**

దరఖాస్తు ప్రక్రియను పార్ట్1, పార్ట్2గా నిర్వహిస్తున్నారు. మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకున్న అనంతరం విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, సంతకాన్ని నిర్దేశిత పరిమాణంలో అప్‌లోడ్ చేయాలి. వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచించారు.

**చివరి రోజు వరకు ఆగొద్దు**

అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హతకు అనుగుణంగా పోస్టులను ఎంపిక చేసుకుని నిర్ణీత గడువులో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

# సర్ మాయాజాలం

**మొదటిపేజీ తరువాయి**

లక్షల ఓట్లను ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చారు. గైర్హాజరు, ఇతర ప్రాంతాలకు తరలిపోవడం, తొలగింపు, డూప్లికేట్ వంటి కారణాలతో ఈ ఓట్లను గుర్తించారు. మొత్తం ఓటర్లతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు 22 శాతం. అంటే ప్రతి నాలుగు ఓట్లలో దాదాపు ఒక ఓటు జాబితా నుంచి బయటకు వెళ్లిన పరిస్థితి కనిపిస్తోంది.



**మరో 93 లక్షల ఓట్లపై సందిగ్ధత**

డిజిటైజేషన్ పూర్తయిన ఓట్ల సంఖ్య 2,64,87,213 కాగా, అందులో 92,87,577 ఓట్లను విత్‌హెల్డ్‌లో ఉంచారు. 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాకపోవడం, సమర్పించిన పత్రాలు, పాత వివరాల మధ్య వ్యత్యాసాలు ఉండటం వంటి కారణాలతో ఈ ఓట్ల ధ్రువీకరణ పూర్తికాలేదు. డిజిటైజ్ అయిన ఓట్లలో ఇవి దాదాపు 35 శాతం కావడం గమనార్హం.

**సగం ఓట్లు సమస్యల్లోనే**

ఏఎస్‌డీడీలో ఉన్న 73.39 లక్షల ఓట్లు, విత్‌హెల్డ్‌లో ఉన్న 92.87 లక్షల ఓట్లను కలిపితే 1.66 కోట్లకు పైగా ఓట్లు సమస్యల పరిధిలో ఉన్నాయి. జూన్ నాటి మొత్తం ఓటర్ల సంఖ్యతో పోలిస్తే ఇది సుమారు 49 శాతం. అయితే విత్‌హెల్డ్ ఓట్లలో అభ్యంతరాలు, పత్రాల పరిశీలన, మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్ని ఓట్లు తుది జాబితాలో కొనసాగుతాయన్నది తేలాల్సి ఉంది.

**గ్రేటర్‌లోనే భారీ ప్రభావం**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో ఓట్లపై ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే ఏఎస్‌డీడీ కేటగిరీలో సుమారు 43 లక్షల ఓట్లు ఉన్నట్లు సమాచారం. మరో 39 లక్షల ఓట్లు మ్యాపింగ్, ధ్రువీకరణ వంటి అంశాల్లో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పరిధిలో ఉన్న ఓట్లలో సగానికిపైగా ఈ మూడు జిల్లాల్లోనే ఉన్నట్లు లెక్కలు సూచిస్తున్నాయి.

**వలసల ప్రభావం**

హైదరాబాద్ మహానగరంగా విస్తరించడంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. వారిలో కొందరు తమ సొంత ప్రాంతాల్లో ఓటును కొనసాగించేందుకు హైదరాబాద్‌లోని ఓటును వదులుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు కూడా ఒక ప్రాంతంలోనే ఓటు కొనసాగించేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**పాతబస్తీలో పత్రాల కొరత**

హైదరాబాద్ జిల్లాలోనే ఏఎస్‌డీడీ కేటగిరీలో సుమారు 19 లక్షల ఓట్లు ఉన్నట్లు వివరాలు చెబుతున్నాయి. పాతబస్తీలో సరైన ధ్రువపత్రాలు లేకపోవడం, ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమైన పత్రాలను సమర్పించకపోవడం కూడా ఇందుకు కారణాలుగా తెలుస్తోంది. హైదరాబాద్ జిల్లాలో సుమారు 6.70 లక్షల ఓట్లకు అనామలీస్ ఉండగా, మరో 6 లక్షల ఓట్లకు మ్యాపింగ్ జరగలేదని సమాచారం.

**కొత్త ఓట్ల నమోదుతోనూ తగ్గుదల**

ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో కొత్త ఓటర్ల నమోదూ జరిగింది. కొత్తగా నమోదైన ఓట్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఓటర్ల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో తుది ఓటర్ల జాబితాలో ఏఎస్‌డీడీ, విత్‌హెల్డ్ కేటగిరీల్లోని ఎన్ని ఓట్లు తిరిగి చేరతాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఎన్నికల సంఘం తుది జాబితా వెల్లడించిన తర్వాతే ఓట్ల తొలగింపు, ధ్రువీకరణపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ప్రిన్సిపల్ మందలించిందని కక్ష..

- రూపారెడ్డి హత్య కేసులో విద్యార్థులే నిందితులు
- ప్రిన్సిపల్‌ను 27 సార్లు కత్తితో పొడిచిన విద్యార్థి
- చోరీకి వెళ్లి హత్యకు పాల్పడిన మైనర్లు
- 70 సీసీటీవీ కెమెరాలతో పోలీసుల దర్యాప్తు
- రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ స్వాధీనం
- జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరు

**నల్గొండ, ఆగస్టు 19:**

జిల్లాలో సంచలనం సృష్టించిన కొండమల్లేపల్లి నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసును పోలీసులు ఛేదించారు. విలాసాలకు అలవాటు పడిన ఇద్దరు మైనర్ విద్యార్థులే ఈ హత్యకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. వారిలో ఒకరు రూపారెడ్డిని 27 సార్లు కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలిపారు.

**చోరీకి వెళ్లి.. హత్య**

ఈ నెల 11న రూపారెడ్డి ఇంట్లో చోరీ చేసేందుకు ఇద్దరు విద్యార్థులు పథకం రూపొందించుకున్నట్లు ఎస్పీ తెలిపారు. వారిలో ఒకరు మాస్క్ ధరించి గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే మాస్క్ జారిపోవడంతో రూపారెడ్డి అతడిని గుర్తించారు. దీంతో భయపడిన నిందితుడు వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. అనంతరం ఆమె సెల్‌ఫోన్‌ను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.

**పాత కక్షతో దారుణం**

గతంలో హాస్టల్‌లో ఉన్న సమయంలో నిందితుడి వద్ద నగదు, సెల్‌ఫోన్ లభించడంతో రూపారెడ్డి అతడిని మందలించినట్లు విచారణలో తేలింది. అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకున్న నిందితుడు.. ప్రధానంగా డబ్బు కోసమే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

**సీసీ కెమెరాలతో ఛేదింపు**

కేసు దర్యాప్తు కోసం పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సుమారు 70 సీసీటీవీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల పునఃప్రారంభమైన తర్వాత గైర్హాజరైన ఇద్దరు విద్యార్థులు భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో హత్య వెనుక అసలు విషయం బయటపడింది.

**నగదు, ఐఫోన్ స్వాధీనం**

నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదు, ఒక ఐఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగదుపై ఉన్న రక్తపు మరకలను ప్రయోగశాలలో పరీక్షించగా అవి మానవ రక్తమని నిర్ధారణ అయినట్లు ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో లభించిన ఇతర ఆధారాలను కూడా పోలీసులు పరిశీలించారు.

**జువైనల్ బోర్డుకు నిందితులు**

నిందితులు ఇద్దరూ మైనర్లు కావడంతో వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరచనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కేసులో సేకరించిన ఆధారాలు, నిందితుల వాంగ్మూలాల ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

# వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19 :**

హుజూర్‌నగర్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 2,160 గృహాల హౌసింగ్ కాలనీని సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మిగిలిపోయిన పనులను సాధ్యమైనంత వరకు ఏడు నుంచి పది రోజుల్లో పూర్తి చేసి ప్రతీ ఇల్లు లబ్ధిదారులు వెంటనే నివాసం ఉండగలిగే స్థితిలో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఆర్డీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు, ఇంజినీర్లు, ఇతర జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీతోపాటు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శ గృహ నిర్మాణ ప్రాజెక్టుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి ముందు మొత్తం 2,160 ఇళ్లను ఇంటింటికీ సాంకేతికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి తలుపులు, కిటికీలు సక్రమంగా ఉండటంతోపాటు విద్యుత్ సౌకర్యం, బాత్‌రూమ్‌లకు నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ సహా కనీస మౌలిక సదుపాయాలన్నీ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పైరవీలకు, పక్షపాతానికి తావుండకూడదు. ఒక్క అనర్హుడికీ ఇల్లు దక్కకూడదు. అదే సమయంలో హుజూర్‌నగర్‌లో నిజంగా ఇల్లు లేని ఒక్క అర్హ కుటుంబం కూడా నష్టపోకూడదు అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల నుంచి వచ్చే సిఫారసులను పరిశీలించవచ్చని, అయితే తుది ఎంపిక మాత్రం ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరగాలని అధికారులకు సూచించారు. ఏళ్లతరబడి చేసిన కృషి, పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాలనీలో ప్రారంభోత్సవం అనంతరం చిన్నపాటి లోపాలు బయటపడినా ప్రాజెక్టు ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రారంభోత్సవానికి ముందే ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి యూకే, అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం సెప్టెంబర్ తొలి వారంలో కాలనీ ప్రారంభోత్సవం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు ఆగస్టు 24 ప్రాంతంలో హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి కాలనీని తుది పరిశీలన చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్రోచ్ రోడ్డు, పచ్చదనం, ప్రజావసరాలు, ఇతర సామూహిక సదుపాయాలను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలో ఇప్పటికే దాదాపు పది వేల అదనపు మొక్కలు నాటినట్లు, విస్తృతంగా పచ్చదనం పెంపొందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కాలనీలో ప్రతిపాదించిన పాఠశాల, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, సామూహిక మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ తదితర సదుపాయాల పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. సమీప వ్యవసాయ భూముల నుంచి వచ్చే నీటితో భవిష్యత్తులో కాలనీలో నీరు నిలవడం లేదా సీపేజ్ సమస్యలు తలెత్తకుండా అప్రోచ్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# సవాళ్లకు అనుగుణంగా సిబ్బంది పునర్వ్యవస్థీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 19:**

మారుతున్న నేర స్వభావం, ప్రజా భద్రతకు ఎదురవుతున్న కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసు శాఖలో మానవ వనరులను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు పోలీస్ అకాడమీలో బుధవారం జరిగిన సమావేశంలో డీజీపీ సి.వి.ఆనంద్ తెలిపారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధాన సవాళ్లుగా ఉండగా ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, ఆహార కల్తీ వంటి అంశాలు పోలీసులకు కొత్త సవాళ్లుగా మారాయని చెప్పారు.

**513 మందికి కొత్త బాధ్యతలు**

గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎసఐబీ తదితర ప్రత్యేక విభాగాల నుంచి 513 మంది సిబ్బందిని ఎనిమిది విభాగాలకు అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. వీరిలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 22మంది ఎస్ఐలు, 14మంది ఏఎస్ఐలు, 84మంది హెడ్ కానిస్టేబుళ్లు, 388 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. అత్యధికంగా 224మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు భద్రత విభాగానికి కేటాయించారు. ఆహార కల్తీ, డ్రగ్ కంట్రోల్‌కు 80మంది, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు 79మంది, సివిల్ సప్లయిస్‌కు 28మంది, డీజీపీ కార్యాలయంటిస్పార్క్‌కు 27మంది, ఏసీబీ, సీఐడీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు 25మంది చొప్పున కేటాయించారు.

**రెండు నెలల అటాచ్‌మెంట్ తర్వాత..**

కొత్త బాధ్యతలు అప్పగించే ముందు సిబ్బందిని వివిధ విభాగాల్లో రెండు నెలలపాటు అటాచ్‌మెంట్‌పై పనిచేయించామని డీజీపీ తెలిపారు. ప్రభుత్వ అనుమతితో ఆయా విభాగాల్లో పోస్టుల ఏర్పాటు ఆధారంగా తుది కేటాయింపులు చేశామన్నారు. సిబ్బంది విద్యార్హతలు, అనుభవం, నేపథ్యాన్ని పరిశీలించడంతోపాటు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. కొత్త విభాగాల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు పోలీస్ అకాడమీలో 11 రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

**తీవ్రవాదం నుంచి సైబర్ నేరాల వరకు..**

రాష్ట్రంలో 1980, 1990 దశకాల్లో వామపక్ష తీవ్రవాదం తీవ్రంగా ఉండేదని డీజీపీ గుర్తు చేశారు. అప్పటి పరిస్థితుల్లో ప్రత్యేక పోలీసు బలగం అవసరమై 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో కేఎస్ వ్యాస్ నేతృత్వంలో ప్రత్యేక విభాగం ఏర్పడిందని తెలిపారు. అదే క్రమంలో గ్రేహౌండ్స్ రూపుదిద్దుకుందని చెప్పారు. గ్రేహౌండ్స్, ఎసఐబీ తదితర విభాగాలు మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో కీలక పాత్ర పోషించాయన్నారు. 2017 తర్వాత మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని, అదే సమయంలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2007లో హైదరాబాద్‌లో లుంబినీ పార్క్, చార్మినార్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రత్యేక కౌంటర్ టెర్రరిజం సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, దాని ఫలితంగా ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలు అభివృద్ధి చెందాయని డీజీపీ వివరించారు.

**విద్యార్థులపై డ్రగ్స్ పంజా**

యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని డీజీపీ ఆనంద్ అన్నారు. గతేడాది 835మంది విద్యార్థుల్లో డ్రగ్స్ ఆనవాళ్లు గుర్తించినట్లు తెలిపారు. మరో విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అధ్యయనంలో సుమారు 70 శాతం మంది విద్యార్థులు డ్రగ్స్‌కు గురైనట్లు తేలిందని చెప్పారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా అడ్డుకోవడంతోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ఇప్పుడే కాపాడుకోకపోతే భవిష్యత్తులో పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు

**సైబర్ నేరాల్లో రూ.1,750 కోట్ల నష్టం**

సైబర్ నేరాలు మరో ప్రధాన సవాలుగా మారాయని డీజీపీ తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్, పెట్టుబడి మోసాలు, నకిలీ యాప్‌ల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని చెప్పారు. గత ఏడాది రాష్ట్రంలో సైబర్ నేరాల కారణంగా సుమారు రూ.1,750 కోట్ల ఆర్థిక నష్టం జరిగినట్లు తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రోడ్డు భద్రతకు పెద్ద పీట**

తాజా పునర్వ్యవస్థీకరణలో రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు డీజీపీ తెలిపారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో సుమారు ఎనిమిది వేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, అమలును మరింత బలోపేతానికి 224మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు సేఫ్టీ విభాగానికి కేటాయించినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటికి సంబంధించిన ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రోడ్డు భద్రత కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి**

కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది నిజాయతీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ సూచించారు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. కొత్త బాధ్యతలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకుని క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల్లో ఫీల్డ్ ఆపరేషన్లు, నిర్వహణ, శిక్షణ తదితర అవసరాలకు సరిపడ సిబ్బందిని కొనసాగించినట్లు డీజీపీ తెలిపారు. మూడు నెలల అనంతరం సిబ్బంది అవసరాలు, పనితీరును మరోసారి సమీక్షిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆక్టోపస్, సీఐడీ, ఎస్ఐబీ, ఇంటెలిజెన్స్ తదితర ప్రత్యేక విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అసమ్మతి స్వరాలపై కాంగ్రెస్ ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 19:

తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరాలపై పార్టీ అధిష్ఠానం కఠిన వైఖరి అవలంబించింది. సొంత ప్రభుత్వం, పార్టీ నాయకత్వంపై బహిరంగంగా విమర్శలు చేసిన వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు మూడు రోజుల్లోగా తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

**సురేఖకు అధిష్ఠానం నోటీసు**

వరంగల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఉన్నాయని అధిష్ఠానం భావించింది. ఈ వ్యవహారంపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరింది.

**పరకాల అభ్యర్థిత్వంపై వ్యాఖ్యలు**

రాబోయే ఎన్నికల్లో పరకాల అభ్యర్థిని ప్రకటించే అధికారం సీఎంబీకి ఎలా ఉంటుందని సుష్మిత ప్రశ్నించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అధిష్ఠానంతో సంబంధం లేకుండా తానే పరకాల నుంచి పోటీ చేస్తానని ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు దారితీశాయి. సొంత నాయకత్వంపై ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణా రాహిత్యంగా పార్టీ భావించింది.

**చిన్నారెడ్డికి షోకాజ్**

వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న వివాదంపై మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణా కమిటీ నోటీసులు ఇచ్చింది. స్థానిక ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన తీవ్ర ఆరోపణలను పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని సీట్లు కేటాయించడం వల్లే తనకు టికెట్ దక్కలేదని చిన్నారెడ్డి ఆరోపించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**మూడు రోజుల్లో వివరణ**

తన వ్యాఖ్యలపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీ చిన్నారెడ్డిని ఆదేశించింది. పార్టీకి చెందిన సీనియర్ నేతలు బహిరంగంగా పరస్పర ఆరోపణలు చేసుకోవడం వల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉందని నాయకత్వం భావిస్తోంది.

**లైన్ దాటితే చర్యలు**

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు, పార్టీ నాయకత్వంపై పరిమితులు దాటి బహిరంగ విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ స్పష్టం చేసింది. ఒకేసారి ఇద్దరు సీనియర్ నేతలకు నోటీసులు జారీ కావడం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీసింది. నోటీసులకు నేతలు ఇచ్చే సమాధానాలను పరిశీలించిన తర్వాత అధిష్ఠానం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

సాధించడం సాధ్యం కాదని, భారీ స్థాయిలో ప్రైవేట్ పెట్టుబడులు, బలమైన ఆర్థిక సంస్థలు, లోతైన ఆర్థిక మార్కెట్లు, వినూత్న నిధుల విధానాలు అవసరమని స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో బుధవారం జరిగిన 50వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రైజింగ్ 2047 కేవలం విజన్ డాక్యుమెంట్ కాదు.. తెలంగాణ ప్రజలతో మనకున్న అభివృద్ధి ఒప్పందం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే బ్యాంకింగ్ రంగం కూడా రూపాంతరం చెందాలి అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ బ్యాంకింగ్ వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను ఎంతవరకు సాధించాయన్నదే కాక ఇచ్చిన రుణాలతో ఎంత అభివృద్ధి జరిగింది, ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎన్ని ఉద్యోగాలు సృష్టించగలిగామనే అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పాదకత ఎంత పెరిగింది, గ్రామీణ ఆదాయం ఎంత మెరుగుపడింది, ఎంత ప్రైవేట్ పెట్టుబడి సమీకరణ జరిగింది అన్నదే బ్యాంకింగ్ పనితీరుకు నిజమైన కొలమానంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గ్రామీణ, వ్యవసాయ రంగం పునాది అని అన్నారు. రైతులకు రుణాలు అవసరమయ్యే సమయంలోనే అందించాలని చెప్పారు. అర్హత ఉన్న రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం చెప్పారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ సహా ఇతర అనుబంధ రంగాలను అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకురావాలన్నారు. రైతుకు రుణం ఇవ్వడం మాత్రమే కాక ఆ రుణాన్ని అధిక, స్థిరమైన వ్యవసాయ ఆదాయంగా మార్చడమే లక్ష్యంగా ఉండాలని సూచించారు. రైతు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే కేవలం రికవరీ చర్యలకే పరిమితం కాకుండా రైతు ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించాలన్నారు. ఉత్పాదకత, మార్కెట్ సదుపాయాలు, కోత అనంతర వసతులు, వర్కింగ్ క్యాపిటల్ వంటి అంశాలను రుణ వ్యూహంలో భాగం చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. జూన్ 2026 నాటికి బ్యాంకులు వ్యవసాయ రంగానికి రూ.52,337 కోట్లు రుణాలుగా అందించడం అభినందనీయమే అయినప్పటికీ రుణాలు సకాలంలో అందడం ముఖ్యమని ఆయన గుర్తు చేశారు. తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) రంగం కీలకమన్నారు. రుణం మంజూరు కావడం కంటే అవసరమైన సమయంలో డబ్బు చేతికి అందడం వ్యాపారులకు ముఖ్యమని చెప్పారు. దరఖాస్తు, మంజూరు, పంపిణీ ప్రక్రియకు స్పష్టమైన, కొలవదగిన కాలపరిమితి ఉండాలని ఆదేశించారు. క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) కింద ఈ త్రైమాసికంలో రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. సీజీటీఎంఎస్ఈ కింద మంజూరు చేసే రుణాలకు పూచీకత్తు




నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. తెలంగాణ రైజింగ్ 2047లోని క్యూర్, ప్యూర్, రేర్ విధానాలకు అనుగుణంగా ప్రాంతాల అవసరాలనుబట్టి ప్రత్యేక రుణ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క అన్నారు. క్యూర్ లో ఏఐ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏరోస్పేస్, స్టార్టప్‌లు, నాలెడ్జ్ రంగాలకు అధునాతన ఫైనాన్సింగ్ అవసరమని తెలిపారు. ప్యూర్ ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పారిశ్రామిక క్లస్టర్లు, గృహ నిర్మాణం, మౌలిక వసతులకు నిధులు అవసరమన్నారు. రేర్ ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, డెయిరీ, ఫిషరీస్, గ్రామీణ పరిశ్రమలకు సకాలంలో, సరసమైన రుణాలు అందించాలని భట్టి విక్రమార్క సూచించారు.

రాష్ట్రంలో జనధన్ ఖాతాలు భారీగా ఉన్నప్పటికీ దాదాపు 19.13 లక్షల ఖాతాల్లో జీరో బ్యాలెన్స్ ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఖాతాలు తెరవడమే కాక వారిని పొదుపు, బీమా, రుణాల దిశగా ప్రోత్సహించడమే నిజమైన ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో నిష్క్రియాత్మకంగా ఉన్న బిజినెస్ కరస్పాండెంట్లను వెంటనే క్రియాశీలకం చేయాలని లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాలను కేవలం బ్యాంక్ లింకేజీలకే పరిమితం చేయకుండా మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌గా తీర్చిదిద్దేలా 'ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్' అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులకు రావాల్సిన రీయింబర్స్‌మెంట్లు సమయానికి అందేలా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తూ ప్రజల సమగ్ర వికాసానికి బ్యాంకింగ్ రంగం ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వ్యవసాయ, ఉత్పాదకత ఆధారిత రుణాలు, ఎంఎస్ఎంఈ/టీస్టార్టప్ ఫైనాన్స్, మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ పరిశ్రమలు, యువత ఉపాధి ఆధారిత రుణాలు, గ్రీన్‌క్లైమేట్ ఫైనాన్స్, డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్, జిల్లాల మధ్య క్రెడిట్ వ్యత్యాసాల నివారణ, దీర్ఘకాలిక మౌలిక వసతుల ఫైనాన్స్, కొత్త పరిశ్రమలుసాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాలకు రైజింగ్ 2047 రోడ్ మ్యాప్‌లో స్పష్టమైన వార్షిక లక్ష్యాలు ఉండాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దానకిషోర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈవో దివ్య, నబార్డ్ సీజీఎం చిన్మయ్ కుమార్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సతీష్ కుమార్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, డీఎఫ్ఎస్ డైరెక్టర్ మానస గంగోత్రి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అడ్డగోలు నిర్ణయాలతో రోడ్డున పడ్డాం

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర సీనియర్ నాయకులు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకుని స్టాంప్ డ్యూటీ చార్జీలు చెల్లించిన తర్వాత తీరా రిజిస్ట్రేషన్ రోజున మీ ఆస్తి 22ఎ జాబితాలో ఉందని అధికారులు చెప్పారని మోహన్ రెడ్డి (బాధితుడు) తెలిపారు. ఇలా చేస్తే తాము ఎక్కడికి వెళ్లాలి.. ప్రభుత్వమే మమ్మల్ని అనాథలను చేస్తే మా ఆవేదన ఎవరు వింటారు అని వాపోయాడు. తాను 2017లో బ్యాంకు లోన్ తీసుకుని కాలనీ మధ్యలో ఇల్లు కొనుక్కున్నాను. ఇటీవల ఉద్యోగం పోవడంతో ఇల్లు అమ్ముకుని వ్యాపారం చేసుకుందామని జూలై 1న రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్తే తమ ఆస్తి 22ఎలో ఉందని చెప్పారు. ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తు పెట్టుకుని రెండు నెలలైనా దిక్కు లేదు. ఇల్లు కొనే వ్యక్తి దగ్గర నుంచి డబ్బులు తీసుకుని అగ్రిమెంట్ చేశాను.. ఆయన లోన్ ఈఎంఐ కూడా కడుతున్నాడు.. కానీ రిజిస్ట్రేషన్ కావడం లేదు. కాలనీ మధ్యలో ఉన్న ఇల్లు ఉన్నట్టుండి 22ఎలోకి ఎలా పోతుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు అని రాజేష్ (బాధితుడు) ప్రశ్నించాడు. 1995లోనే లేఅవుట్ అనుమతులు పొంది వందలాది ఇళ్లు నిర్మించుకున్నాం. కానీ సర్వే నం.330ని ఒక్కసారిగా 22ఎలో పెట్టారు. జూలైలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చినా దాన్ని చెత్తబుట్టలో వేశారు. ప్లాట్లు కొనుక్కున్న మధ్యతరగతి ప్రజలు ఇవాళ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, 5050 సెటిల్మెంట్ల కోసం లేదా 30% కమీషన్ డిమాండ్ల కోసమే ఈ లేఅవుట్లను అడ్డం పెట్టుకుని ప్రజలను ఆగం చేస్తోంది అని దేవేందర్ రావు (హెచఎమ్‌టీ హౌసింగ్ కాలనీ సొసైటీ సెక్రటరీ) ఆరోపించారు. మా కాలనీలో 1500 ఇళ్లు ఉన్నాయి. గతంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను ఇప్పుడు యూఎల్‌సీ పేరుతో ఆపేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విన్నవించినా ఎలాంటి పరిష్కారం చూపలేదు అని బి.ఎన్.నగర్, ఉప్పల్ బాధితులు వాపోయారు. పదేళ్ల క్రితం క్లియర్ డాక్యుమెంట్లతో బ్యాంకు లోన్ ద్వారా ప్రాపర్టీ కొన్నాను. అవసరం ఉండి అమ్ముకుందామని స్టాంప్ డ్యూటీ కట్టిన తర్వాత ప్రొహిబిషన్ లిస్టులో ఉందన్నారు. రెండు సర్వే నంబర్ల సాకుతో కాలనీ మొత్తం 22ఎలో పెడితే సామాన్య కుటుంబాల పరిస్థితి ఏంటి? 22ఎ అని ముద్ర వేస్తే మా భూమిని ఎవరు కొంటారు శ్రీనివాస్ (అమీన్‌పూర్ బాధితుడు) ప్రశ్నించాడు.

బాధితుల ఆవేదనను విన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాల వల్ల, కమీషన్ల దాహం వల్ల లక్షలాదిమంది సామాన్యుల జీవితాలు రోడ్డునపడ్డాయని మండిపడ్డారు. బాధితుల తరఫున బీఆరఎస్ పార్టీ అసెంబ్లీ లోపల, బయట పోరాడుతుందని, 22ఎ పేరుతో జరుగుతున్న దందాను అరికట్టి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. 22ఎ బాధితుల రక్షణకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని, పదిమంది న్యాయవాదులతో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అడ్వకేట్ కల్యాణ్ (ఫోన్: 812535604)ని సంప్రదిస్తే తమ లీగల్ సెల్ ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారన్నారు. 30% కమీషన్లు, 5050 సెటిల్మెంట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ భూములను 22ఎలో పెట్టిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, పొంగులేటిలకు రియల్ ఎస్టేట్ వ్యాపారం తెలిస్తే బీఆరఎస్ నాయకులకు ప్రజల తరఫున పోరాటాలు తెలుసన్నారు. యాదాద్రిలో 40 వేల ఎకరాలు 22ఎలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. లక్షలాదిమంది జీవితాలను రోడ్డున పడేసిన మంత్రి పొంగులేటిని తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 22ఎ భూముల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులతో హరీశ్ రావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. లీగల్ సెల్ సపోర్ట్‌తో పాటు ఎమ్మెల్యేలుగా తాము కూడా అధికారులతో, కలెక్టర్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యే వరకు మీ వెంటే ఉంటాం.. ఎవ్వరూ భయపడి 20%, 30% కమీషన్లు ఇవ్వవద్దు.. తక్కువ ధరలకు ఆస్తులు అమ్ముకోవద్దు.. ఎంతటి పోరాటానికైనా సిద్ధపడి ప్రభుత్వం మెడలు వంచి మీ ఆస్తులను రక్షించే బాధ్యత బీఆరఎస్ తీసుకుంటుంది.. 'హూడా', హెచ్ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్లలో 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న ఇళ్లను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టారంటే దీని వెనుక ఎంత పెద్ద కమీషన్ల దందా నడుస్తోందో అర్థమవుతోందన్నారు. బుద్వేల్ గ్రామం సర్వే నం.282, 283, 284లలోని 30 ఎకరాల భూమి కోసం సర్వే సెటిల్మెంట్ డైరెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి రాత్రికి రాత్రే 22ఎ నుంచి క్లియర్ చేసి కోట్లాది రూపాయల దందా చేశారన్నారు. శేరిలింగంపల్లి సర్వే నం.20/1, 21లో ఎస్ఏఎస్ ఇన్‌ఫ్రా ప్రాపర్టీకి 30% కమీషన్ తీసుకుని 22డిఎ నుంచి క్లియర్ చేసి రిజిస్ట్రేషన్లు చేయించారని, బిల్డర్ పని అయిపోయాక మళ్లీ పది రోజుల క్రితం దాన్ని 22ఎ లోకి మార్చారని ఆ నాయకులు ఆరోపించారు. సంగారెడ్డి సమీపంలో శిల్పా మోహన్ రెడ్డి భూమిని 22ఎ నుంచి తీసి రిజిస్ట్రేషన్లు చేశాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసి మళ్లీ 22ఎలో పెట్టించారన్నారు. వీరి ఇష్టారాజ్యంతో సామాన్యుల జీవితాలు ఏమవ్వాలి అని ప్రశ్నించారు. అమీన్‌పూర్ కేఎసఆర్ కాలనీలో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ 500 ఇళ్లను 22ఎలో పెట్టి కాలనీ వాసులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. పొంగులేటి పది రోజుల క్రితమే మో ఎకరం కూడా 22ఎలో పెట్టలేదు అన్నారు.. నిన్నేమో అధికారులు పొరపాటు చేశారు సారీ అంటున్నారు.. చిన్నచిన్న విషయాలకే సీఐడీ, విజిలెన్స్ విచారణలు వేసే రేవంత్ రెడ్డి లక్షలాదిమంది జీవితాలతో ఆడుకున్న ఈ 22ఎ కుంభకోణంపై సీఐడీ ఎంక్వైరీ ఎందుకు వేయడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి ఈ దందాతో సంబంధం లేకపోతే తక్షణమే మంత్రి పొంగులేటి ని కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తాండూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎకరాల్లో కొని గజాల చొప్పున బకరాలకు అమ్ముతున్నారని అని రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరే ప్రభుత్వ అసలు రంగును బయటపెట్టిందన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రజలకు నిద్ర లేని రాత్రులు మిగిల్చిన ఈ ప్రభుత్వం ఒక తుగ్లక్ ప్రభుత్వంలా మారిపోయిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును ప్రభుత్వమే సుమోటోగా స్వీకరించి ఆన్‌లైన్ నుంచి 22ఎ ఆంక్షలను వెంటనే తొలగించాలని అన్నారు. అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే భూభారతి వెబ్‌సైట్‌ను డౌన్ చేసి, హైదరాబాద్ జిల్లా వివరాలు కనిపించకుండా మాయం చేశారన్నారు. 2008లోనే డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సీలింగ్ రద్దయి హెచఎండీఏ, జీహెచఎంసీ పర్మిషన్లతో కట్టుకున్న ఇళ్లను కూడా ఇప్పుడు సీలింగ్ భూములని చెప్పడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బాధితులతో కలిసి పెద్ద ఎత్తున సీఎం ఇల్లు ముట్టడికి సిద్ధమవుతాం అని హెచ్చరించారు.

# టిక్కెట్ ఇవ్వకుంటే ఒంటరి పోరు

- **సీఎం రేవంతా.. పొంగులేటా?**
- **కాక రేపిన కొండా సురేఖ తనయ**
- **ఆమె వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపీ మల్లు రవి**



వరంగల్,ఆగస్టు 19 :

కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహార శైలిలో మార్పు వచ్చిందన్నారు. 'పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు' అని కూడా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి మురళి కూడా సహకరించారని సుష్మితా పటేల్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో మురళి సహకారం ఉందన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా అని సుష్మిత సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు. రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మిత ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మిత ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పూర్తి వివరాలు తెప్పించుకున్న తర్వాత ఆమెపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

ఖమ్మం, ఆగస్టు 19 :

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. లేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వంద శాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రూ.61.76 కోట్లతో పల్లెగూడెంలో సీసీ, బీటీ రోడ్లతోపాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేశారు. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31లోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**కేంద్ర ప్రభుత్వానివి కుట్రపూరిత రాజకీయాలు**

**– ఎస్ఐఆర్ పేరుతో భారీగా వోట్ల తొలగింపు**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నదని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఎస్ఐఆర్ అనే పక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు ఎస్ఐఆర్ అనే భూతాన్ని చూపి భారీగా వోట్ల తొలగింపుకు తెరలేపిందన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పీఏసీ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కో ఇన్చార్జి సచిన్ సావంత్, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివసా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల వోట్లే లక్ష్యంగా సుమారు 67 నుంచి 68 లక్షల వోట్లను తొలగించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మరో 70 లక్షల వోట్లను గాలిలో పెట్టి వోటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారు. కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 45 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక

# థియేటర్ స్క్రీన్స్ ఆధారంగా టికెట్ ధరలు

- **సినిమా టిక్కెట్లపై ప్రభుత్వం కీలక ఆదేశాలు**
- **ఐదు షోలకు అనుమతి.. ఆదాయంలో కార్మికులకు వాటా**

హైదరాబాద్, ఆగస్ట్19 :




తెలంగాణలో సినిమా టికెట్ రేట్లపై ప్రభుత్వం కీలక జీవో జారీ చేసింది. కొత్తగా స్పెషల్ థియేటర్స్ కేటగిరీని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7.1 సౌండ్, 2కె/4కె స్క్రీన్లకు స్పెషల్ కేటగిరీ వర్తించనుంది. ప్రతి థియేటర్‌లో 25 శాతం నాన్‌ప్రీమియం సీట్లు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం 8 నుంచి రాత్రి ఒంటిగంట వరకు 5 షోలకు అనుమతి ఇచ్చింది. చిన్న సినిమాలకు ప్రతి రోజు ఒక షో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రూ.100 కోట్లు పైబడిన సినిమాలకు ప్రభుత్వం సూపర్ హై బడ్జెట్ హోదా కల్పించింది. తొలి 10 రోజులు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కల్పించింది. టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత శాతాన్ని కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వాలని షరతు పెట్టింది.



# కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

- **నసీర్ మాద్నీ సంచలన వ్యాఖ్యలు**

**లాహోర్, ఆగస్టు 19 :**

పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ మత బోధకుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్‌నగర్‌లో ఈనెల 14న జరిగిన సమావేశంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన నసీర్ మాద్నీ అనే ఆ బోధకుడు కశ్మీర్ గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఉగ్ర సంస్థ లష్కర్‌ఎతొయిబా(ఎల్‌ఈటీ) చీఫ్ హఫీజ్ సయీద్ కశ్మీర్‌లోకి పదివేల మంది ఉగ్రవాదులను పంపించినట్టు చెప్పాడు. దీంతో, కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. హఫీజ్ సయీద్ సారథ్యంలోని ఎల్‌ఈటీ భారత్‌లో అనేక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. 26/11 దాడుల్లో పాల్గొన్న పాక్ ఉగ్రవాదులు సముద్ర మార్గంలో ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజులపాటు మారణ హోమం సృష్టించారు. ఈ ఉగ్రవాద దాడిలో 166మంది మరణించగా 300మంది గాయపడ్డారు. ఇక గతేడాది పహల్గాం దాడిలో 26మంది సాధారణ పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి జమ్ము లోని కోర్టు హఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి, అమెరికా కూడా ఎల్‌ఈటీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి.



# పరీక్షల నిర్వహణలో సమగ్ర సంస్కరణలు తేవాలి

- **'నీట్' లీక్ వ్యవహారంలో సుప్రీం విచారణ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 :**

'నీట్' ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారంపై విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీయేను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, 'నీట్' పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీయేలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీయే పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీయేలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

- **విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ**



ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

- **మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రధాని సమీక్ష**
- **మంత్రుల డిజిటల్ రిపోర్ట్ కార్డులపై సమీక్ష**
- **ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పనితీరుపై అంచనా**
- **ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ర్యాంకింగ్స్**
- **యువతతో అనుసంధానానికి ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి**
- **ప్రజలతో నిరంతర సంభాషణకు మంత్రులకు సూచన**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:**

కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. మే 1 నుంచి ఆగస్టు 15 వరకు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై మంత్రులు చేసిన పోస్టులు, వాటికి వచ్చిన లైక్స్, కామెంట్లు, మొత్తం ఎంగేజ్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని డిజిటల్ రిపోర్ట్ కార్డును రూపొందించారు. ఈ ర్యాంకింగ్స్‌లో ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు.

**ఎంగేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి**

మంత్రుల సోషల్ మీడియా పనితీరును అంచనా వేయడంలో కేవలం ఫాలోవర్ల సంఖ్యకే పరిమితం కాలేదు. పోస్టులకు వస్తున్న స్పందన, లైక్స్, కామెంట్లు, ప్రజలతో మంత్రులకు ఉన్న అనుసంధానం, మొత్తం ఎంగేజ్‌మెంట్‌ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో డిజిటల్ మీడియా కీలకంగా మారిందని సమావేశంలో ప్రస్తావించారు.

**జెన్ జీతో కనెక్షన్**

దేశంలో యువత సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో వారితో అనుసంధానమయ్యేందుకు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించాలని మోదీ సూచించారు. ముఖ్యంగా జెన్ జీని ఆకట్టుకునేలా ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలను సులభమైన, ఆసక్తికరమైన కంటెంట్ ద్వారా వారికి చేరువ చేయాలని దిశానిర్దేశం చేశారు.



**ఇన్‌స్టాగ్రామ్‌పై మోదీ ఫోకస్**

ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో మంత్రులు చురుగ్గా వ్యవహరించాలని ప్రధాని సూచించారు. కేవలం అధికారిక ప్రకటనలు, కార్యక్రమాల వివరాలను పోస్టు చేయడం కాకుండా యువతను ఆకట్టుకునే విధంగా కంటెంట్‌ను రూపొందించాలని చెప్పారు.

**ప్రజలతో నిరంతర సంభాషణ**

మంత్రులు తమ సోషల్ మీడియా ఖాతాలను మరింత ఇంటరాక్టివ్‌గా మార్చుకోవాలని మోదీ సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను తెలుసుకుంటూ వారితో నిరంతరం సంభాషించే విధంగా సోషల్ మీడియా వ్యూహాలను రూపొందించుకోవాలని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య డిజిటల్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మంత్రులు పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

# పూర్తి వందేమాతరంపై సీడబ్ల్యూసీ సంచలన నిర్ణయం

- **కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో దేశ సమగ్రత, సమాఖ్య వ్యవస్థ మరియు పార్లమెంటరీ ప్రాతినిధ్యంపై పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఢిల్లీలోని ఇందిరా భవన్ వేదికగా ఈ రోజు (19082026)CWC సమావేశం జరిగిన విషయం తెలిసిందే. దేశ సమగ్రత, సమాఖ్య వ్యవస్థ, పార్లమెంటరీ ప్రాతినిధ్యంపై పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా వ్యతిరేకించింది. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, ప్రస్తుతం ఉన్న 543 స్థానాల పరిమితిని అలాగే కొనసాగించాలని పార్టీ డిమాండ్ చేసింది.

జనాభా ప్రాతిపదికన చేపట్టే డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడం సరికాదని, ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే తక్షణమే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది. అలాగే 'వందేమాతరం' జాతీయ గీతాలాపనపై కొనసాగుతున్న వివాదంపై చర్చిస్తూ, 1937 నాటి సీడబ్ల్యూసీ తీర్మానానికి అనుగుణంగా మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలనే విధానానికి కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటించింది. మరోవైపు సరిహద్దుల్లో చైనా దురాక్రమణలు, చొరబాట్ల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సీడబ్ల్యూసీ తీవ్రంగా తప్పుబట్టింది.

సరిహద్దుల్లోని వాస్తవ పరిస్థితులను దేశ ప్రజలకు వెల్లడించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తింది. భారత భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా చేస్తున్న కుట్రలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడి దేశానికి స్పష్టమైన సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని, ఈ అంశంపై పార్లమెంట్‌లో లోతైన చర్చ జరగాలని తీర్మానించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సీడబ్ల్యూసీ పిలుపునిచ్చింది.





# కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం

- **అర్ధరాత్రి వేళ ఘటన.. 9మంది మృత్యువాత**
- **మృతులు బంగ్లాదేశీయులుగా గుర్తింపు**

**కోల్‌కతా, ఆగస్టు 19 :**

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మీర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో ఓ చిన్నారి సహా తొమ్మిదిమంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడిన వారిని సమీప హాస్పిటల్‌కు తరలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. న్యూ మార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో ఈ హోటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. వైద్యం కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్ల వైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించి ఎనిమిదిమంది మరణించగా పలువురు గాయపడిన విషయం విదితమే.



# కేంద్రంపై కాంగ్రెస్ పోరుబాట

- **నీట్ లీకేజీ, రామ మందిర విరాళాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయం**
- **క్షేత్రస్థాయిలో నిరసనలు చేపట్టాలని సీడబ్ల్యూసీ తీర్మానం**
- **543 లోక్‌సభ స్థానాల కొనసాగింపునకు డిమాండ్**
- **నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించిన కాంగ్రెస్**
- **800 నగరాలకు 'ఛాత్రోం కీ గూంజ్' విస్తరణ**
- **చైనా చొరబాట్లపై కేంద్రాన్ని నిలదీసిన సీడబ్ల్యూసీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:**



కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, రామ మందిర విరాళాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లి దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ కార్యవర్గ కమిటీ (సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పార్లమెంటులో నీట్ అంశంపై విపక్షాల ఐక్యత కారణంగా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, దీనిని తమ విజయంగా పార్టీ అభివర్ణించింది.

**543 స్థానాలకే కాంగ్రెస్ మద్దతు**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనను కాంగ్రెస్ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను యథాతథంగా కొనసాగించాలని సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. మహిళా రిజర్వేషన్లను కూడా ఇదే సంఖ్యలోని స్థానాల్లో అమలు చేయాలని పేర్కొంది. నియోజకవర్గాల సంఖ్య పెంపునకు తాము అంగీకరించబోమని తేల్చిచెప్పింది.

**800 నగరాలకు యువత కార్యక్రమం**

విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నిర్వహించే పలు కీలక సమావేశాల్లో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొననున్నారు.

**చైనా చొరబాట్లపై ప్రశ్నలు**

అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్ల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన స్పందన ఇవ్వాలని సీడబ్ల్యూసీ డిమాండ్ చేసింది. దేశ విదేశాంగ విధానం పలు అంశాల్లో విఫలమైందని విమర్శించింది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై కేంద్రం ప్రజలకు సమాధానం చెప్పాలని కోరింది.

**పార్టీ కార్యాచరణపై కీలక నిర్ణయాలు**

కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణలో నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎ.ఈ.ఆర్.ఓ. లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 2 లక్షల 10 వేల 297 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువు లోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, డి ఆర్ ఓ స్వర్ణా లత , మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ నేమత్ హోలి ,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ బ్రాండ్ కాంగ్రెస్ దే

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

- వరి వద్దన్నా వేసిన రైతులకు అండగా ఉంటాం
- చెరువుమాదారం 'మోడల్ సోలార్ విలేజ్'గా గుర్తింపు



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి : వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా వరి వద్దని చెప్పినా పంట వేసిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నీటి ఎద్దడి వల్ల ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని, అయితే ఇప్పటివరకు సాగు ప్రారంభించని రైతులు మాత్రం ఆరుతడి లేదా ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని సూచించారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

**ఇంటింటికీ సోలార్ విద్యుత్ వెలుగులు**

చెరువుమాదారంలో నిర్వహించిన పునరుత్పాదక ఇంధన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఉచిత విద్యుత్ భావనకు మూలరూపం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఉద్ఘాటించారు. చెరువుమాదారాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికీ రూ. 1.40 లక్షల వ్యయంతో సోలార్ అమర్చామని, ఉచిత విద్యుత్ వినియోగం పోను మిగిలిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆ మొత్తాన్ని నేరుగా వినియోగదారుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. భవిష్యత్తులో గృహజ్యోతి లబ్ధిదారులతో పాటు వ్యవసాయ మోటార్లకు కూడా సోలార్ ప్లాంట్లు ఇస్తామని తెలిపారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. కాంగ్రెస్‌లోకి చేరికలు**

బుద్ధారంలో రూ. 1.97 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు , కొంగరలో రూ. 1.05 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో కొంగర గ్రామానికి చెందిన స్వతంత్ర సర్పంచ్ మల్లెంపూడి కృష్ణకుమారి వార్డు సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నేలకొండపల్లి, బోదులబండ, చెన్నారం, ఆచార్యులగూడెం గ్రామాల్లో పర్యటించి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామ పంచాయతీలో రెండు ఫామ్ పాండ్స్ నిర్మించాలి

- పెన్షన్ అప్లికేషన్ ఫామ్ విషయంలో నిర్లక్ష్యం తగదు...
- శంకర్ పల్లి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** ప్రతి గ్రామపంచాయతీలో తప్పకుండా రెండు ఫామ్ పాండ్స్ ను నిర్మించాలని అలాగే గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరి పెన్షన్ అప్లికేషన్ ఫామ్ తీసుకోవాలని శంకర్ పల్లి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రోజు ఆయన పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తో కలిపి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , డీఎల్పిఓ సతీష్ కుమార్ తో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో వీక్లీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఫామ్ పాండ్స్ నిర్మాణం గురించి, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కోసం రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలో తప్పకుండా జలసిరి పథకంలో భాగంగా రెండు ఫామ్ పాండ్స్ నిర్మించాలని, కమ్యూనిటీ సోఫిట్ లు, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, బోర్వెల్ రీఛార్జ్ పాయింట్లు నిర్మించాలని సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరి పెన్షన్ అప్లికేషన్ ఫామ్ తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు కానీ నిర్లక్ష్యం గానీ జరగకుండా అర్హులు మాత్రమే పెన్షన్ పొందే విధంగా పూర్తి జాగ్రత్త వహించాలని తెలియజేయడం జరిగింది. అలాగే డి ఎల్ పి ఓ సతీష్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో గ్రామ పంచాయతీకి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి రాబోయే మూడు సంవత్సరాలలో చేయబోయే పనులను సర్పంచ్ తో సంప్రదించి, వచ్చే సంవత్సరానికి చేపట్టబోయే పనుల వివరాలు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# దేవరంపల్లిలో వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం...

**హాజరైన ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య**

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:**



చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గామాత, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. సర్పంచ్ మనీలా నరహరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గ్రామ దేవతలు గ్రామ ప్రజలందరినీ సుఖసంతోషాలతో చల్లగా కాపాడాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఉండి, గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. దేవాలయాల నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కూసుమంచిలో వికలాంగులకు త్రీ వీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీ



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** కూసుమంచి అర్హులైన వికలాంగుల జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అర్హులైన వికలాంగులకు త్రీ వీలర్ మోటార్ సైకిళ్లను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కుమారి యలయ్య కి త్రీ వీలర్ మోటార్ సైకిల్ ను చెన్నారం గ్రామ సర్పంచ్ బట్టపోతుల నాగమణి కిరణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.. క్యాంపు ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,"వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి చేసుకునేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమే లక్ష్యంగా పని చేస్తోంది"_ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# కష్టంలో అండగా నిలిచిన 1986-87 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు

**కందికొండ శ్రీనివాసరావు కుటుంబానికి ₹52,222 ఆర్థిక సహాయం**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి, ఇటీవల స్వర్గస్తులైన కీ॥శే॥ కందికొండ శ్రీనివాసరావు పెద్ద కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎస్ ఎస్ సి 1986–1987 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి1986 బ్యాచ్ మిత్రులు ₹21,722/-, ఎస్ ఎస్ సి1987 బ్యాచ్ మిత్రులు ₹30,500/ చొప్పున కలిపి మొత్తం ₹52,222/ (యాభై రెండు వేల రెండు వందల ఇరవై రెండు రూపాయలు) నగదును శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అందజేశారు.కష్ట సమయంలో తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని స్థానికులు, బంధుమిత్రులు ప్రశంసించారు. "కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి, మానవత్వానికి నిదర్శనం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహాయం అందించిన ప్రతి ఒక్క మిత్రుడికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు,వేల్పుల శ్రీనివాస్, వెక్కిరాల శ్రీనివాస్, దండా రవీంద్రబాబు, ఎన్.వి. సత్యనారాయణ, ఎస్.కె. జావేద్, మామిడి వీరభద్రం, దేవండ్ల నరసింహారావు, పగిడికత్తుల నిర్మల, బుస్సా శ్రీనివాస్, మారోజు గోపాలాచారి, కందికొండ శ్రీనివాస్, శ్యామల కోటేశ్వర రావు, మొగులోజు కృష్ణ పాల్గొన్నారు

# ఆనంద్ కుమార్ పాటిల్ జయంతి

**హైదర్ నగర్ లో ఘనంగా అన్నదానం**



**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** హైదర్‌నగర్‌లో కీర్తిశేషులు ఆనంద్ కుమార్ పాటిల్ జయంతిని పురస్కరించుకుని ఆనంద్ కుమార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1,000 మందికి అన్నదానం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి మిత్రులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆనంద్ కుమార్‌తో తమకున్న అనుబంధాన్ని, స్నేహ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ... ఆయన భౌతికంగా లేకపోయినా తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన సేవాభావాన్ని స్మరిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణం ఆపాలి

**బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్**



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** చేవెళ్ల మండలం కుమ్మెరలో అసైన్డ్ భూమిలో అనుమతులు లేకుండా మసీదు నిర్మాణానికి పునాదులు వేస్తున్నారని బజరంగ్‌దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ ఆరోపించారు. బుధవారం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎలాంటి అనుమతులు లేవని గ్రామ కార్యదర్శి కరుణాకర్ తెలిపినా...పనులు కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ధర్మప్రచార్ రాఘవేంద్రచారి, బజరంగ్ దళ్ కార్యకర్తలు మహేంద్ర, వడ్ల అక్షయ్, మాజీ సర్పంచ్ భానుతేజ, చెన్నోల శ్రీనివాస్, కావలి లక్ష్మీనారాయణ, కావలి కుమార్, బోనగిరి దర్శన్, చంద్రశేఖర్‌రెడ్డి, చాకలి శ్రీకాంత్, కావలి వెంకటేశం, బోధే విష్ణువర్ధన్‌రెడ్డి, బాధే శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

రాజముద్ర
తెలుగు దిన పత్రిక

## కోదాడ-ఖమ్మం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్ స్వారీ గాయాలతో ఆసుపత్రికి తరలింపు**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి కోదాడ–ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వివరాల ప్రకారం నేలకొండపల్లి నుండి ఖమ్మం వైపు మోటార్ బైక్ పై వెళ్తున్న వ్యక్తిని రమేష్ దాబా ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ స్వారీ తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్నాడు.స్థానికులు వెంటనే 108 కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వ్యక్తి నేలకొండపల్లి మండలం, ఎసి బిసి కాలనీ కి చెందిన పొట్టపెంజర గాంధీ గా గుర్తించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

## పాఠశాలకు లాప్టాప్, సోలార్ సిసి కెమెరా అందజేసిన

**చాట్ల విజయ కృష్ణ**



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు లాప్టాప్, సోలార్ సిసి కెమెరా, చాట్ల విజయకృష్ణ అందజేశారు, వారు మాట్లాడుతూ మా యొక్క నాన్న చాట్ల నర్సయ్య గారి జ్ఞాపకార్థం ఈ వస్తువులను పాఠశాలకు అందజేయడం జరుగుతుందని, తాను పుట్టిన గ్రామానికి ఏదో రకంగా సేవ చేయాలని సంకల్పంతో పాఠశాలకు, విద్యార్థులకు ఈ వస్తువులు వినియోగించుకోవాలని ఇక ముందట కూడా పాఠశాలకు, గ్రామానికి నా యొక్క సేవలు అందిస్తానని చెప్పారు, ఈ వస్తువులు ఇచ్చినందుకు విజయ్ కృష్ణకు పాఠశాల తరపున ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, చందు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్స్ ఫోరం ప్రత్యేక సమావేశం



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండల వార్డ్ మెంబర్స్ ఫోరం ప్రత్యేక సమావేశం మండల అధ్యక్షులు చెన్నం శెట్టి ప్రశాంత్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వార్డ్ మెంబర్స్ ఐక్యత, వార్డ్ మెంబర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, గౌరవ వేతనం, వార్డ్ మెంబర్స్ హక్కులు మరియు న్యాయమైన డిమాండ్ల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.వార్డ్ మెంబర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వార్డ్ మెంబర్స్ గౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం ఫోరం తరపున సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు పిప్పిరి లింబాద్రి, ఉపాధ్యక్షులు కరికే సత్యరాజు, సలహాదారులు రెడ్డి మల్లేష్, శ్రీనివాస్, బిట్ల రవి, భాస్కర్, నవీన్, రవి తదితరులు, అలాగే మండలంలోని పలువురు వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పూర్తయిన వారికి గడియారం అందజేత



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసిన వారికి వాళ్లకు గోడ గడియారం, మొక్కలు, గ్రామ సర్పంచ్, పాలకవర్గం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు మెంబర్లు సెక్రెటరీ నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి కార్యాలయంలో ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం

- పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి
- తీవ్రమైన కేసులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రాసెక్యూషన్ రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు, కోర్టు విచారణలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, నేరస్థులకు శిక్షలు పడేలా దర్యాప్తు, ప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులతో కేసుల వారీగా సమీక్ష నిర్వహించి, కేసుల దర్యాప్తులో నాణ్యత, సాక్ష్యాధారాల సేకరణ, ఛార్జ్‌షీట్‌ల దాఖలు, కోర్టు విచారణలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. కేసుల్లో సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించడం, సాక్షులను సమర్థవంతంగా కోర్టులో ప్రవేశపెట్టడం, ప్రాసిక్యూషన్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవడం, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మహిళలు, చిన్నారులు, ఎన్ డి పి ఎస్ , పోక్సో , తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నేరస్తులకు చట్టపరంగా శిక్ష పడేలా ప్రాసిక్యూషన్‌ను బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, తాండూర్ జె ఎఫ్ సి ఎం కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ ) అన్వేష్, డి సి ఆర్ బి డి.ఎస్.పి జానయ్య, వికారాబాద్ డి.ఎస్.పి అంజయ్య, తాండూర్ డి.ఎస్.పి యాదయ్య, పరిగి డి.ఎస్.పి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ అనిల్ కుమార్, జిల్లాలోని సీఐ లు, కోర్టు డ్యూటీ అధికారులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మోమిన్‌పేట్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని మోమిన్‌పేట్, మార్పల్లి, నవాబుపేట్ పోలీస్ స్టేషన్ల శాంతిభద్రతలు, నేర పరిస్థితులు, తీవ్రమైన నేరాల దర్యాప్తు, పెండింగ్ కేసులు, పోలీస్ రికార్డులు, సీసీటీఎన్ ఎస్ నమోదు, ఎన్ బి డబ్ల్యులు, సమన్లు, గన్ లైసెన్సులు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ రికార్డులు, కేసు ఫైళ్ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ తీవ్రమైన నేరాల కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు సంబంధిత కేసులను నిరంతరం సమీక్షిస్తూ ఎం బి డబ్ల్యులు, సమన్ల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ ఎస్ లో కేసులకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేయడంతో పాటు రికార్డుల ఆన్‌లైన్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రామాలు, ప్రధాన రహదారులు, ఎంట్రీ –ఎగ్జిట్ ప్రాంతాల్లో సీసీటీవీ నిఘాను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మోమిన్‌పేట్ సర్కిల్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సాధించిన పురోగతిని ఎస్పీ అభినందించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ కార్యాలయ వాతావరణం పట్ల సంతృప్తి, ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసింగ్ సేవలు అందించడంతో పాటు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, ప్రజా భద్రతలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్ పేట్ సీఐ వెంకట్, ఎస్.ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## పరిగి సబ్ జైలు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం పరిగి సబ్ జైలును సందర్శించి సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. సబ్ జైలులోని భద్రతా ఏర్పాట్లు, ఖైదీల భద్రత, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది విధులు తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జైలులోకి అనధికారిక వస్తువులు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పోలీస్, జైలు సిబ్బంది సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జైలు అధికారులు భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధులు, అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలపై జిల్లా ఎస్పీకి వివరాలు అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేశ్ మీనా,, పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఏఆర్ డిఎస్పి వీరేష్, పరిగి సిఐ కొండల్ రెడ్డి, పరిగి సబ్ జైల్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ నాయకులు డిమాండ్




**రాజముద్ర న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండల కేంద్రంలోబుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలో భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు అనేకంగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారురాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ప్రతి ఒక భూ సమస్య పరిస్కారం చేస్తామని అంటున్న క్షేత్రస్థాయిలో పరిస్కారం కావడం లేదు అన్నారు మండల రెవిన్యూ లో సిబ్బంది కొరత ఉందని గతం లో ప్రజావాణి లో పిర్యాదు చేసినప్పటి కి పూర్తి స్థాయి లో సిబ్బంది నీ నియమించడం లేదు అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ సమస్యలను త్వర త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూడాలని అన్నారు భూభారతిలో వచ్చిన దరఖాస్తులు ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు జిల్లా అధికార యంత్రాంగం సమస్యలు త్వరగా పరిష్కరించాలని మండల అధికారులు కు సూచనలు చేయాలనీ అన్నారు మండల కేంద్రంలో భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారు అని అన్నారు పరిష్కరించని యెడల అతి త్వరలో మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కాంతాల అంజిరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి చోక్కల శ్రీశైలం సిపిఐ మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య పిప్పల కనకయ్య గన్నేరువరం సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొమ్మకంట అంజయ్య చారి మాదాపూర్ సిపిఐ గ్రామ సహాయ కార్యదర్శి లింగం గణేష్ మండల నాయకులు ఎండీ నయీమ్ న్యత కొమురయ్య కిష్టయ్య దామా సంపత్ కోర్వి చంద్రయ్య కొరివి పోచయ్య తదితరులు పాల్గొన్నారు అలాగే గుండ్లపల్లి నుండి పో త్తూరు వరకు యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసే యువజన సంఘాల నాయకులకు సిపిఐ పూర్తి సంపూర్ణ మద్దతు ఉంటుంది అన్నారు

## గన్నేరువరం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**రాజముద్ర న్యూస్, గన్నేరువరం:** ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుకొండ దత్తాద్రి అసోసియేషన్ గన్నేరువరం మండల ఉపాధ్యక్షుడు ఇనుకొండ లక్ష్మణ్, కోశాధికారి వేముల రాములు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బూర తిరుపతి, మఠం ఆంజనేయులు, మటం తిరుపతి, బూర శ్రీకాంత్, కాలువ నాగరాజు, గర్మకుర్తి శశి తదితరులు పాల్గొన్నారు

# శ్రీలంకపై టీమిండియా ఘన విజయం

**స్పోర్ట్స్ డెస్క్:**



శ్రీలంకతో గాలె వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. శ్రీలంకను రెండో ఇన్నింగ్స్‌లో 206 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్.. 165 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 202527 పాయింట్ల పట్టికలో టీమిండియా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ప్రస్తుతం భారత్ 10 టెస్టుల్లో 5 విజయాలు, 4 ఓటములు, ఒక డ్రాను చేసుకుంది. 64 పాయింట్లు, 53.33 పర్సంటేజ్ పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది.

శ్రీలంకపై విజయం సాధించినప్పటికీ భారత్ ఐదో స్థానంలోనే కొనసాగుతోంది. అయితే 53.33 శాతం పాయింట్లతో టాప్4కు చేరువైంది. ఆస్ట్రేలియా 77.78 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. దక్షిణాఫ్రికా 75 శాతంతో రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 72.22 శాతంతో మూడో స్థానంలో, బంగ్లాదేశ్ 66.67 శాతంతో నాలుగో స్థానంలో ఉన్నాయి. శ్రీలంక 33.33 శాతం పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ 24.36 శాతం, పాకిస్థాన్ 22.22 శాతం, వెస్టిండీస్ 20.83 శాతం పాయింట్లతో వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. శ్రీలంకపై తొలి టెస్టులో సాధించిన విజయం భారత్‌కు సిరీస్‌లో 10 ఆధిక్యాన్ని అందించడంతో పాటు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలోనూ కీలకంగా మారింది. టాప్4లోకి చేరాలంటే భారత్ మిగిలిన మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాల్సి ఉంటుంది.

గాలె టెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులు చేసింది. యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ 230 బంతుల్లో 167 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కేఎల్ రాహుల్ 82 పరుగులు చేయగా.. ధ్రువ్ జురెల్ 51 పరుగులు చేశాడు. రిషభ్ పంత్ 39 పరుగులు చేశాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య నాలుగు వికెట్లు పడగొట్టగా.. కేశర నువంత మూడు వికెట్లు, అసిత ఫెర్నాండో రెండు వికెట్లు తీశారు.

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ లో 284 పరుగులు చేసింది. సోనల్ దినూష శతకం (100) చేయగా.. నిరోషన్ డిక్వెల్లా 80 పరుగులతో రాణించాడు. శ్రీలంకను 284 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ నాలుగు వికెట్లతో అదరగొట్టాడు. రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టగా.. కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 193 పరుగులు చేసింది. రిషభ్ పంత్ 69 బంతుల్లో 66 పరుగులు బాదాడు. దేవదత్ పడిక్కల్ 44, కేఎల్ రాహుల్ 35 పరుగులు చేశారు. దీంతో శ్రీలంక ముందు భారత్ 372 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని ఉంచింది. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో నాలుగు వికెట్లు పడగొట్టగా.. ప్రభాత్ జయసూర్య మూడు వికెట్లు తీశాడు. 372 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక.. భారత బౌలర్ల ధాటికి 206 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ ధనంజయ డి సిల్వ 59 పరుగులతో పోరాడగా.. సోనల్ దినూష 84 పరుగులతో పోరాడే ప్రయత్నం చేశాడు. మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో శ్రీలంక ఓటమి తప్పలేదు. మానవ్ సుతార్ రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఆరు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా, ప్రసిధ్ కృష్ణ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. మహ్మద్ సిరాజ్ ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్‌లో సుతార్ 10 వికెట్లతో భారత విజయంలో కీలకంగా నిలిచాడు.

# సీఎస్‌కే కీలక బాధ్యతల్లో ధోనీ

**స్పోర్ట్స్ డెస్క్:**

ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్ కొత్త ప్రధాన కోచ్ ఎంపికపై దృష్టి సారించింది. దాదాపు 18 ఏళ్లపాటు జట్టుకు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఇటీవల సీఎస్‌కేతో విడిపోవడంతో.. ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు అన్వేషణ మొదలైంది. ఈ క్రమంలో కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియలో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సీఎస్‌కే భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**విదేశీ కోచ్ వైపే మొగ్గు**

కొత్త ప్రధాన కోచ్‌గా విదేశీ వ్యక్తినే నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రముఖ క్రికెట్ జర్నలిస్ట్ వెంకట కృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. కోచ్ నియామకంపై అధికారిక ప్రకటన అక్టోబర్ తర్వాత వెలువడే అవకాశం ఉంది. విదేశీ కోచ్ ఎంపిక ప్రక్రియను ధోనీ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

ఫ్లెమింగ్ వారసుడిగా న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేర్లు వినిపిస్తున్నాయి. భారత మాజీలు రాహుల్ ద్రవిడ్, హేమంగ్ బదానీ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే విదేశీ కోచ్ వైపే సీఎస్‌కే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుండటంతో.. భారత మాజీలకు అవకాశం తగ్గినట్లుగా ప్రచారం జరుగుతోంది.



**హస్సీకి కలిసొచ్చే అంశాలెన్నో**

సీఎస్‌కేతో సుదీర్ఘ అనుబంధం ఉన్న ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ మైక్ హస్సీ పేరు కూడా ప్రధాన కోచ్ పదవికి పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఆటగాడిగా సీఎస్‌కే తరఫున సేవలందించిన ఆయన.. ప్రస్తుతం జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా కొనసాగుతున్నారు. సీఎస్‌కే వాతావరణం, జట్టు పనితీరు, ఆటగాళ్లతో ఉన్న అనుబంధంపై హస్సీకి మంచి అవగాహన ఉండటం ఆయనకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. ఐపీఎల్ 2027కు ముందు ఆటగాళ్ల మార్పిడిపై కూడా సీఎస్‌కేకు సంబంధించి పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ వ్యవహారంలోనూ ధోనీ కీలకంగా వ్యవహరించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో కొత్త కోచ్ ఎంపికతో పాటు జట్టు కూర్పులో సీఎస్‌కే ఎలాంటి మార్పులు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## అగార్కర్‌తో విభేదాలు.. గంభీర్‌పై అసంతృప్తి..

# టీమిండియాలో లుకలుకలు?

టీమిండియా సీనియర్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్‌పై మరోసారి చర్చ మొదలైంది. ఇటీవల ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో వన్డేలో సెంచరీ చేసిన తర్వాత రోహిత్ తన రిటైర్మెంట్ ఆలోచనను మార్చుకున్నట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో రోహిత్, బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలను బీసీసీఐ అధికారికంగా ఇప్పటివరకు ధృవీకరించలేదు. ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ వన్డే కెరీర్‌పై బీసీసీఐ సెలెక్టర్లు చర్చించినట్లు సమాచారం. తొలి రెండు మ్యాచ్‌ల తర్వాత తన వన్డే భవిష్యత్‌పై ఆలోచిస్తానని రోహిత్ సెలెక్టర్లకు హామీ ఇచ్చారట. అయితే లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేలో అద్భుత సెంచరీ సాధించడంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ ఇన్నింగ్స్ తర్వాత రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పే ఆలోచనను మార్చుకున్నాడట. ఇదే సమయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో రోహిత్‌కు విభేదాలు తలెత్తినట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా అగార్కర్‌ను చీఫ్ సెలెక్టర్ పదవి నుంచి తొలగించాలని రోహిత్ కోరినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు వ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నారనే విషయంలో కూడా రోహిత్ శర్మ తన అభ్యంతరాలను వ్యక్తం



చేసినట్లు మరో నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) అధిపతి వీవీఎస్ లక్ష్మణ్‌కు టీమ్ మేనేజ్‌మెంట్‌లో మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించారట. అయితే రోహిత్ వన్డే భవిష్యత్తుకు ఎలాంటి ప్రమాదం లేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరగనున్న తదుపరి వన్డే సిరీస్‌కు కూడా అతడిని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రోహిత్ వన్డే కెరీర్ సజావుగా సాగనుందట. అయితే రోహిత్ వన్డే భవిష్యత్, అగార్కర్‌తో విభేదాలపై వస్తున్న వార్తలకు బీసీసీఐ నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.



## 10 వికెట్లతో శ్రీలంక నడ్డి విరిచిన

# భారత యువ బౌలర్..

శ్రీలంకతో జరిగిన గాలే టెస్టులో భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ సంచలన ప్రదర్శనతో మ్యాచ్ విజేతగా నిలిచాడు. టెస్ట్ కెరీర్ ప్రారంభించిన స్వల్ప కాలంలోనే తన వైవిధ్యమైన స్పిన్ బౌలింగ్‌తో అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఏకంగా 10 వికెట్లు పడగొట్టి, భారత్ 165 పరుగుల భారీ విజయం సాధించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో లంక బ్యాటర్లను కట్టడి చేయడంలో సుతార్ కీలకంగా వ్యవహరించాడు. తన 21.4 ఓవర్ల కోటాలో 76 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజాతో కలిసి పిచ్‌ను చక్కగా సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో సుతార్ మరింత ప్రమాదకరంగా మారాడు. శ్రీలంక బ్యాటర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 23.4 ఓవర్లలో కేవలం 55 పరుగులే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. పిచ్‌పై లభిస్తున్న టర్న్‌ను వాడుకుంటూ వరుసగా వికెట్లు తీసి లంకను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. చివరి వికెట్‌గా కేశర నువంత (20)ను క్విక్కర్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను ముగించడంతో పాటు, తన కెరీర్‌లో తొలిసారిగా ఒకే టెస్టులో 10 వికెట్ల మైలురాయిని అందుకొని గాల్లోకి పంచ్ విసురుతూ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. జూన్ 2026లో టెస్టు క్రికెట్ లోకి అడుగుపెట్టిన ఈ యువ స్పిన్ సంచలనం, ఇంత తక్కువ సమయంలోనే జట్టులో తన స్థానాన్ని పటిష్టం చేసుకున్న తీరు అద్భుతం. మ్యాచ్ అనంతరం సోషల్ మీడియా వేదికగా క్రికెట్ అభిమానులు, మాజీ ఆటగాళ్లు, నెటిజన్లు మానవ్ సుతార్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సుతార్ ప్రదర్శించిన క్రమశిక్షణ, లైన్ అండ్ లెంగ్త్ భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకమని కొనియాడుతున్నారు.

# విరాట్ కోహ్లీ నా 'బ్రదర్'..

- పీవీ సింధు ఆసక్తికర వ్యాఖ్యలు..

భారత బ్యాడ్మింటన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో ఉన్న ప్రత్యేక అనుబంధంపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. విరాట్ కోహ్లీని తాను సొంత సోదరుడిగా భావిస్తానని, కెరీర్‌లోని కష్టకాలంలో ఆయన ఇచ్చిన సలహా తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని వెల్లడించారు. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సింధు, విరాట్‌తో ఉన్న సాన్నిహిత్యం , మైదానంలో ఆయన ప్రదర్శించే పట్టుదలపై ప్రశంసల వర్షం కురిపించారు. కెరీర్‌లో తీవ్ర నిరాశలో ఉన్న సమయంలో ఒకసారి విరాట్ కోహ్లీని కలిసినట్లు సింధు గుర్తుచేసుకున్నారు. ఏదీ కలసిరావడం లేదని తాను చెప్పినప్పుడు, "ఏదీ ఆలోచించకుండా కేవలం మైదానంలోకి అడుగుపెట్టు. నీవు ఏమిటో, నీ కష్టం ఏమిటో నీకు తెలుసు. ఎలాంటి భయం లేకుండా నీ సహజ సిద్ధమైన ఆటను ఆడు. పోయేదేమీ లేదు, నువ్వేంటో ప్రపంచానికి చూపించు" అని విరాట్ ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఆ ఒక్క మాట తనలో సరికొత్త దృక్పథాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు.

అత్యున్నత స్థాయికి ఎదిగిన క్రీడాకారుడి నుంచి ఇలాంటి ప్రోత్సాహం లభించడం గొప్ప విషయమని, తానేదైనా టోర్నీ గెలిచినప్పుడు ఆ సంతోషాన్ని విరాట్‌తో పంచుకుంటానని సింధు చెప్పారు. ఎంత సాధించినా విరాట్ ప్రదర్శించే క్రమశిక్షణ, నిబద్ధత ఇతరులకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో జరుగుతున్న బీడబ్ల్యూఎఫ్ (BWF) ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఐదుసార్లు పతక విజేతగా నిలిచిన పీవీ సింధు శుభారంభం చేశారు. మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో ఐర్లాండ్‌కు చెందిన సోఫియా నోబుల్‌పై 217, 2111 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మైదానంలో నిలకడగా రాణిస్తూనే, విరాట్ లాంటి అగ్రశ్రేణి అథ్లెట్ల అనుభవాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నానని సింధు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రీక్వార్టర్స్‌కు సింధు..

- రెండో రౌండ్‌లో ఓడిన లక్ష్యసేన్

స్పోర్ట్స్ : ఢిల్లీలో జరుగుతున్న బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ క్రీడాకారిణి పీవీ సింధు ప్రీక్వార్టర్స్‌కు చేరుకుంది. టోర్నీలో ఆమె వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. బుధవారం జరిగిన ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు 2116, 217 తేడాతో కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌ను ఓడించింది. 35 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో సింధుకు ప్రత్యర్థి నుంచి పోటీ ఎదురైంది. తొలి గేములో 88 వరకు ఇద్దరూ పాయింట్ల కోసం పోటీపడ్డారు. కానీ ఆ తర్వాత సింధు దూకుడు పెంచి తొలి గేము నెగ్గింది. ఇక రెండో గేములో ఒకానొక సమయంలో సింధు 912తో వెనుకబడింది. అప్పుడు బలంగా పుంజుకున్న సింధు కెనడా ప్లేయర్ దూకుడుకు కళ్లెం వేసింది. 1515తో స్కోరును సమం చేసి ఆ తర్వాత వరుసగా పాయింట్స్ గెలిచి విజేతగా నిలిచింది. మరోవైపు, యువ ప్లేయర్ ఆయుశ్ శెట్టి సంచలన ప్రదర్శన కొనసాగుతోంది. తొలి రౌండ్‌లోనే వరల్డ్ నం.1 ఆటగాడికి షాకిచ్చిన అతను రెండో రౌండ్‌లోనూ విజయం సాధించాడు. శ్రీలంక ప్లేయర్ దుమిందు అబేవిక్రమతో తలపడిన ఆయుశ్ 218, 2110 తేడాతో విజయం సాధించాడు. కేవలం 26 నిమిషాల్లోనే మ్యాచ్‌ను సొంతం చేసుకుని ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. పురుషుల డబుల్స్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డిచిరాగ్ శెట్టి కూడా ముందంజ వేసింది. రెండో రౌండ్‌లో స్కాట్లాండ్ ప్లేయర్లతో తలపడాల్సి ఉండగా వారు గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకున్నారు. దీంతో సాత్విక్ జోడీ వాకోవర్ ద్వారా ప్రీక్వార్టర్స్‌కు చేరుకుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టోధ్రువ్ కపిల జోడీ 2111, 2111 తేడాతో లియోంగ్ లోక్ చోంగ్‌వెంగ్ చి(మకావు చైనా) ద్వయాన్ని ఓడించి మూడో రౌండ్‌లో అడుగుపెట్టింది.



**లక్ష్యసేన్ ఔట్**

టోర్నీలో భారత్‌కు భారీ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ లక్ష్యసేన్ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించాడు. అమెరికాకు చెందిన గారెట్ టాన్‌తో తలపడిన సేన్ 2119, 1921, 1721 తేడాతో ఓడిపోయాడు. గంటా 13 నిమిషాలపాటు ఇద్దరు హోరాహోరీగా పోటీపడ్డారు. మొదట తొలి గేము నెగ్గి సేన్ శుభారంభం చేశాడు. కానీ, మిగతా రెండు గేముల్లో మాత్రం ప్రత్యర్థిని నిలువరించలేకపోయాడు. తొలి గేము కోల్పోయిన తర్వాత బలంగా పుంజుకున్న టాన్.. సేన్ దూకుడుకు కళ్లెం వేశాడు. సేన్ పోటీనిచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పతకం తెస్తాడని భావించిన సేన్ రెండో రౌండ్‌లోనే ఓడిపోవడం భారత అభిమానులకు నిరాశ కలిగించేదే. యువ క్రీడాకారిణి ఉన్నతి హుడా కూడా ముందంజ వేయలేకపోయింది. రెండో రౌండ్‌లో ఆమె 2111, 921, 2123 తేడాతో కెనడాకు చెందిన మిచెల్లె లీ చేతిలో ఓడిపోయింది.

# డ్రగ్ స్మగ్లర్‌గా మారిన మాజీ రెజ్లర్..

స్పోర్ట్స్ :నల్లమందు స్మగ్లింగ్ కేసులో మూడేళ్లుగా పరారీలో ఉన్న మాజీ జాతీయ స్థాయి రెజ్లర్ అమిత్ షియోరన్‌ను మంగళవారం రాత్రి ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. హర్యానాలోని రోహ్‌తక్ జిల్లాకు చెందిన అమిత్ 2013 జాతీయ క్యాడెంట్ రెజ్లింగ్ పోటీలో కాంస్య పతకం గెలిచాడు. హర్యానా, ఢిల్లీలోని రెజ్లింగ్ శిక్షణా కేంద్రాలకు సరఫరా చేయడానికి నల్లమందును సేకరించాడని అతనిపై ఆరోపణలు ఉన్నాయి. 2023 ఏప్రిల్‌లో జార్ఖండ్‌కు చెందిన సరఫరదారు రాజేశ్ నాగ్‌ను జార్ఖండ్ పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో అతను నల్లమందు స్వీకరింప్రేధాన వ్యక్తులలో అమిత్ ఒక్కడని తెలిపాడు. దీంతో 2023 డిసెంబర్‌లో కోర్టు అతన్ని నేరస్తుడిగా ప్రకటించగా అప్పటి నుంచి అమిత్ పరారీలో ఉన్నాడు. మంగళవారం రాత్రి తన బంధువును కలవడానికి అమిత్ వస్తున్నాడని ఢిల్లీ పోలీసులకు కచ్చితమైన సమాచారం అందింది. దీంతో వలపన్ని మధుబన్ చౌక్ మెట్రో స్టేషన్ సమీపంలో అతన్ని పట్టుకున్నారు. అతనిపై ఆరు క్రిమినల్ కేసులో ఉన్నట్టు తెలుస్తోంది. ఢిల్లీ పోలీసులు విచారణ నిమిత్తం అతన్ని జార్ఖండ్ పోలీసులకు అప్పగించారు. విచారణలో అమిత్ సంచలన విషయాలు బయటపెట్టాడు. రోహ్‌తక్‌లోని మెహర్ సింగ్ అఖాడాలో, ఢిల్లీలోని చత్రసాల్ స్టేడియంలో చాలా మంది రెజ్లర్లు తమ పని గంటలు, ట్రైనింగ్ సెషన్స్‌ను పెంచుకోవడానికి నల్లమందు తీసుకోవడం తాను గమనించినట్టు చెప్పాడు. త్వరగా, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అమిత్ డ్రగ్ సప్లయిర్‌గా మారినట్టు పోలీసులు తెలిపారు.

# ఆ ఇద్దరి వల్లే ఈ గెలుపు సాధ్యమైంది!

శ్రీలంకతో గాలె వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత టెస్టు చరిత్రలో 600వ మ్యాచ్‌గా నిలిచిన ఈ టెస్టులో విజయం సాధించడం జట్టుకు ప్రత్యేకంగా మారింది. ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్‌కు కీలక పాయింట్లు దక్కాయి. మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. 600వ టెస్టులో విజయం సాధించడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నాడు. భారత్‌కు 600వ టెస్టు మ్యాచ్‌లో విజయాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపాడు. '600వ టెస్టు మ్యాచ్‌లో విజయాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ విజయంను ఎప్పటికీ మర్చిపోలేను. వాతావరణ పరిస్థితుల కారణంగా మ్యాచ్ పూర్తిగా జరుగుతుందా? లేదా? అనే సందేహం ఉన్నప్పటికీ.. ఆటగాళ్లు ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొన్నారు. మ్యాచ్‌లో ఒక దశలో టీమిండియా ఆధిపత్యంలో ఉన్నప్పటికీ.. పరిస్థితులు కొంత క్లిష్టంగా మారాయి. అయినా మా ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. రెండో ఇన్నింగ్స్‌లో త్వరగా కొన్ని వికెట్లు కోల్పోయినా ఆందోళన చెందలేదు. 400 పరుగులు చేయాలనే లక్ష్యంతో బ్యాటర్లు దూకుడుగా ఆడాలని నిర్ణయించుకున్నారు. పిచ్‌పై పరుగులు చేయడం అంత సులభంగా లేకపోవడంతో.. వీలైనన్ని ఓవర్లు శ్రీలంకకు బౌలింగ్ చేయాలనే ఉద్దేశంతో భారత్ వేగంగా పరుగులు చేయాలని ప్రయత్నించింది. ఈ క్రమంలో కొన్ని వికెట్లు కోల్పోయాము, అయినప్పటికీ మేము మంచి స్థితిలోనే ఉన్నాము' అని శుభ్‌మన్ గిల్ చెప్పాడు. శ్రీలంకపై భారత విజయంలో కీలక పాత్ర పోషించిన యువ స్పిన్నర్ మానవ్ సుతార్‌పై శుభ్‌మన్ గిల్ ప్రశంసలు కురిపించాడు. 'మానవ్ సుతార్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. భారత్ తరఫున ఆడిన తొలి మ్యాచ్ నుంచే తన ప్రతిభను చూపిస్తున్నాడు. సుతార్‌లో మంచి టాలెంట్ ఉంది. అతడు చాలా కాలం పాటు టీమిండియాకు సేవలందిస్తాడు' అని చెప్పాడు. గాలె టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో మానవ్ ఆరు వికెట్లు పడగొట్టి శ్రీలంక బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ నాలుగు వికెట్లు పడగొట్టిన అతడు.. మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు సాధించి భారత్ విజయంలో కీలకంగా నిలిచాడు.



భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ ప్రదర్శనను కూడా శుభ్‌మన్ గిల్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. 'సెంచరీ చేయడం ముఖ్యమే అయినప్పటికీ.. శతకం తర్వాత కూడా అదే దూకుడును కొనసాగిస్తూ భారీ స్కోరు సాధించడం అతడి ఇన్నింగ్స్‌లో ప్రత్యేకత. ఇలాంటి ప్రదర్శనలే పోటీగా ఉన్న మ్యాచ్‌ను భారత్‌కు అనుకూలంగా మారుస్తాయి' అని తెలిపాడు. తొలి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ 167 పరుగులతో అద్భుతంగా రాణించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 44 పరుగులు చేసాడు. స్పిన్నర్లపై అతడు ఆధిపత్యం చెలాయించిన తీరు చూడటానికి ఎంతో బాగుందని గిల్ అభిప్రాయపడ్డాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ చేరడమే తమ లక్ష్యమని శుభ్‌మన్ గిల్ చెప్పాడు. టెస్టుల్లో విజయాలు అంత సులభంగా రావని, అందుకే శ్రీలంకపై సాధించిన ఈ విజయం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నాడు. 600వ టెస్టులో విజయం, డబ్ల్యూటీసీ పాయింట్లు, యువ ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో గాలె టెస్టు టీమిండియాకు అన్ని విధాలా ప్రత్యేకంగా నిలిచింది. అందుకే గిల్ చాలా హ్యాపీగా ఉన్నాడు.

# సానియా మీర్జా రెండో పెళ్లి?..

**స్పోర్ట్స్ డెస్క్:**

భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. సుదీర్ఘకాలం టెన్నిస్‌లో అగ్రస్థాయిలో కొనసాగిన ఆమె.. కెరీర్‌లో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. వ్యక్తిగత జీవితంలోనూ ఆమెకు సంబంధించిన విషయాలు తరచూ వార్తల్లో నిలుస్తుంటాయి. సానియా మీర్జా 2010లో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం దుబాయ్‌లో కలిసి జీవించిన ఈ జంట.. అనంతరం 2024లో విడిపోయారు. అప్పటి నుంచి సానియా తన కుమారుడితో కలిసి జీవిస్తూ.. టెన్నిస్ అకాడమీ, ఇతర వృత్తిపరమైన కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నారు. షోయబ్ మాలిక్‌తో విడిపోయిన తర్వాత సానియా రెండో వివాహంపై గతంలోనూ పలు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా క్రికెటర్ మహ్మద్ షమీతో ఆమెకు సంబంధం ఉందంటూ అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తల్లో వాస్తవం లేదని తర్వాత స్పష్టమైంది. తాజాగా సానియా మరోసారి వివాహం చేసుకోబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. ఓ విదేశీ వ్యాపారవేత్తతో ఆమె కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని, తమ బంధాన్ని వివాహ బంధంగా మార్చుకోవాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారని కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. కుటుంబ సభ్యులు కూడా ఈ సంబంధానికి అంగీకారం తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే సానియా మీర్జా రెండో వివాహానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. విదేశీ వ్యక్తితో ఆమె ప్రేమలో ఉన్నారనే వార్తలకు కూడా అధికారిక ధ్రువీకరణ లేదు. దీంతో ప్రస్తుతం ఈ ప్రచారాన్ని కేవలం వార్తలుగానే చూడాల్సి ఉంటుంది. ఆమె లేదా కుటుంబ సభ్యుల నుంచి స్పష్టత వచ్చిన తర్వాతే ఈ విషయంపై పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.



# నన్ను అందుకోసమే అడుగుతున్నారు..

## తమన్నా ఆగ్రహం

వెండితెరపై తన గ్లామర్‌తో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, ఒకవైపు హీరోయిన్‌గా నటిస్తూనే మరోవైపు స్పెషల్ సాంగ్స్‌తో బాక్సాఫీసును షేక్ చేస్తున్నారు. ప్రస్తుతం వ్వన్, రేంజర్, రాగిణి3, నో ఎంట్రీ2, ఓదెల2 వంటి వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో సినీ పరిశ్రమపై, దర్శకుల ఆలోచనా విధానంపై తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చాలామంది కేవలం ఐటమ్ సాంగ్స్ కోసమే సంప్రదిస్తున్నారని తమన్నా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు సవాలుతో కూడిన, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేయాలని ఎంతో ఆసక్తి ఉందని తెలిపారు.

కానీ ఇండస్ట్రీలో చాలామంది దర్శకులు తనను కేవలం సెక్సీ ఇమేజ్‌కే పరిమితం చేస్తున్నారని, నటిగా తనలోని పూర్తి ప్రతిభను చూపించడానికి తగిన అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన గ్లామర్ ఇమేజ్‌ను పక్కనపెట్టి, ఒక నటిగా గుర్తించే పవర్‌ఫుల్ క్యారెక్టర్లు ఇవ్వాలని కోరారు. అలాగే మారిన నేటి సినిమా ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. కాలంతో పాటు సినిమాలు కూడా మారుతున్నాయని, కథ డిమాండ్ చేసినప్పుడు వచ్చే ముద్దు లేదా రొమాంటిక్ సన్నివేశాలను విడిగా చూపిస్తూ తప్పుగా అంచనా వేయకూడదని అన్నారు. కథలో భాగమైన విషయాలను అంతే సహజంగా చూడాలని అభిప్రాయపడ్డారు. నటిగా అభిప్రాయాలను ధైర్యంగా బయటపెట్టిన తమన్నా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.




# జనవరి 12 విడుదల

## టైటిల్ రివీల్ చేసిన అనిల్ రావిపూడి

హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో, విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఓ బిగ్ ప్రాజెక్టు రాబోతున్న విషయం తెలిసిందే. ఇందులో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చాడు డైరెక్టర్ అనిల్ రాడిపూడి. ఈ మేరకు ఓ సరికొత్త వీడియోను రిలీజ్ చేస్తూ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. #venkyAnil5 and #NKRAR2 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ మూవీకి 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. అంతే కాకుండా దీనికి 'బావబామ్మర్ది సౌజన్యంతో' అనే క్యాచీ ట్యాగ్ లైన్‌ను జతచేశారు. ఇక ఈ ప్రమోషనల్ వీడియో విషయానికి వస్తే.. ఈ.వి.వి సత్యనారాయణ రూపొందించిన 'అప్పుల అప్పారావు' సీన్‌తో స్టార్ట్ అయిన ఈ వీడియోలో.. హీరోలు, హీరోయిన్స్ అనిల్‌ను సినిమా టైటిల్ గురించి అడుగుతారు. 'జనవరి 12 విడుదల' అని అనిల్ చెప్పగా.. అడిగేది విడుదల తేదీ కాదు సినిమా టైటిల్ అంటూ వారంత కన్ఫ్యూజ్ కావడం, చివరికి ఇదే టైటిల్ అని రివీల్ చేయడం వంటి సన్నివేశాలతో ఈ వీడియో ఆద్యంతం వినోదాత్మకంగా సాగింది. కాగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది జనవరి 12న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధం చేస్తున్నారు మేకర్స్.

# టీషర్ట్ విప్పేసి శరణ్యా హాట్ షో

మోస్ట్ బ్యూటిఫుల్ నటి శరణ్య శెట్టి మరోసారి తన గ్లామర్ లుక్‌తో అభిమానులను ఫిదా చేసింది. తెలుగు ప్రేక్షకులకు ఈ ముద్దుగుమ్మ పెద్దగా పరిచయం లేకపోయినా.. కన్నడలో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది.

తన నటనతో కన్నడ ఇండస్ట్రీలో ప్రత్యేక క్రేజ్‌ను సంపాదించుకున్న ఈమె.. సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ, అప్పుడప్పుడు తన గ్లామరస్ ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంటుంది. తాజాగా శరణ్య శెట్టి అదిరిపోయే స్టైలిష్ లుక్‌లో కనిపించింది. బ్లాక్ ప్యాంట్‌కు మ్యాచ్ అయ్యే టీషర్ట్‌ను ధరించి ఫొటోలకు పోజులిచ్చింది. కొన్ని ఫొటోల్లో టీషర్ట్ బటన్స్ విప్పి తన స్టైలిష్ లుక్‌ను మరింత హైలైట్ చేయగా.. మరికొన్ని ఫొటోల్లో టీషర్ట్‌ను పక్కన పెట్టి గ్లామర్ టచ్‌తో ఆకట్టుకుంది. అంతేకాకుండా.. తన కురులను ముఖంపై పడేలా, అలాగే వెనక్కి వదిలేసి విభిన్నమైన స్టిల్స్ ఇచ్చింది ఈ ఫొటోల్లో శరణ్య శెట్టి గ్లామర్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో ఈ బ్యూటీ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# నిధిపై ఈడీ ప్రశ్నల వర్షం

క్రమ ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ వ్యవహారానికి సంబంధించి టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్‌ను న్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) అధికారులు విచారించారు. సుమారు నాలుగు గంటల పాటు కొనసాగిన ఈ విచారణలో పలు కీలక అంశాలపై అధికారులు ఆమెను ప్రశ్నించినట్లు సమాచారం. 'జీత్ విన్' (JeetWin) వంటి పలు వివాదాస్పద బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ ప్రచారంలో నిధి అగర్వాల్ పాత్రపై ఈడీ అధికారులు ఆరా తీశారు. సదరు బెట్టింగ్ యాప్‌లతో ఆమె కుదుర్చుకున్న ఒప్పంద పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రచార కార్యక్రమాల కోసం ఆమెకు ఎంత పారితోషికం (రెమ్యునరేషన్) అందింది? ఆ డబ్బులు ఏ మార్గాల ద్వారా (హవాలా లేదా బ్యాంకింగ్ ఛానల్స్) చెల్లించబడ్డాయి? అనే కోణంలో అధికారులు ప్రశ్నలు సంధించారు. కాగా, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్న అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, మనీ లాండరింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ విదేశాలకు నిధులను తరలిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఈ యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న సినీ తారలు, సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ దృష్టి సారించింది. ఇప్పటికే ఈ కేసులో పలువురు ప్రముఖులకు నోటీసులు జారీ చేయగా, విడతల వారీగా విచారణ కొనసాగిస్తోంది.

**మౌనంగా వెనుదిరిగిన నిధి..**

నాలుగు గంటల పాటు జరిగిన ఈ సుదీర్ఘ విచారణ అనంతరం నిధి అగర్వాల్ ఈడీ కార్యాలయం నుండి బయటకు వచ్చారు. అక్కడే వేచి ఉన్న మీడియా ప్రతినిధులు కేసు వివరాల గురించి అడిగినప్పటికీ, ఆమె ఏమీ మాట్లాడకుండానే తన వాహనంలో అక్కడి నుండి

# కష్టసమయంలో నన్ను కాపాడింది ఆ సినిమానే..



కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కుమార్తెగా రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అదితి శంకర్, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును, ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటున్న ఈ భామ, త్వరలోనే 'వన్స్ మోర్' చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. విఘ్నేష్ శ్రీకాంత్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామాలో అర్జున దాస్ సరసన అదితి హీరోయిన్‌గా నటించగా, మిలియన్ డాలర్ స్టూడియోస్ బ్యానర్‌పై యువరాజ్ గణేశన్ నిర్మించారు. సోనా ఒలికల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ సినిమా ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న అదితి శంకర్, ఈ ప్రాజెక్ట్ తనకు దక్కిన సమయం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు.

కథ వినడానికి ముందు ఈ సినిమా నిర్మాత ఎవరని అడిగి తెలుసుకున్నానని, మిలియన్ డాలర్ స్టూడియోస్ సంస్థ కథల ఎంపికలో మంచి అభిరుచి కలిగి ఉంటుంది కాబట్టి కథ వినడానికి ఆసక్తి చూపించానని తెలిపారు. దర్శకుడు శ్రీకాంత్ కథ చెప్పడం ప్రారంభించిన కేవలం 15 నిమిషాల్లోనే ఈ సినిమా చేయడానికి ఓకే చెప్పేశానని అన్నారు. ఆ సమయంలో తనపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్, నెగెటివిటీ వచ్చాయని, ఆ ప్రతికూల పరిస్థితుల నుంచి బయట పడటానికి ఈ సినిమా తనకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని అదితి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది 2 గంటల 15 నిమిషాల నిడివితో సాగే స్వచ్ఛమైన రొమాంటిక్‌కామెడీ చిత్రమని, థియేటర్ల నుంచి బయటకు వచ్చేటప్పుడు ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చెప్పారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com